

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 30, జులై 2024 | 16 పేజీలు





# స్థానిక సమరంపై.. ఫోకస్

గ్రామ పంచాయతీల ఎన్నికలకు సిఎం గ్రీన్ సిగ్నల్

2లో..

**స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సన్నద్ధమవుతున్న ఈసీ**

**సర్పంచ్ అభ్యర్థిగా ఊహల పల్లకిలో ఆశావాహులు...**

**రిజర్వేషన్లదెబ్బకి జనరల్ డల్..**

ములుగు జిల్లా, జులై 29, ప్రభాతవార్త :
ములుగు జిల్లాలోని 174 గ్రామ పంచాయతీలలో ఓ తీపి కబురు అన్ని పార్టీల లీడర్లలో ఉత్సాహం నింపింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న

# ఏజెన్సీలో టెన్షన్... టెన్షన్....!

- ఉత్తర తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మావోల పిలుపు
- దామెరతోగు, రంగాపురం ఎన్ కౌంటర్ బూటకమని హెచ్చరిక
- ఒక వైపు ఏజెన్సీ అడవుల్లో మావోల సంస్మరణ సభలు
- మరొక వైపు బంద్ కట్టడికి రహదారుల దిగ్బంధం
- అడుగడుగునా పోలీసులు వాహనాల తనిఖీలు
- టార్గెట్‌లను అప్రమత్తం చేసిన పోలీస్ అధికారులు

5లో..



# అంతా మా ఇష్టం!

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :
నెలనెలా మామూళ్లు ఇస్తున్నాం అడిగిన పనులు చేస్తున్నాం. ఉన్నతాధికారులొస్తే చెప్పిన విధంగా విడిది ఇస్తున్నాం. ఇంకేం చేస్తాం. ఇక మద్యం షాపుల నిర్వహణ అంతా మా ఇష్టం. మమ్మల్ని నిబంధనలు సరిగా లేవని ప్రశ్నించే హక్కు మీకు



**మామూళ్లు ఇస్తున్నాం కదా...**

**ఎక్సైజ్ అధికారులకు ఝలక్**

**ఇటీవల ఎస్ఐ పై దురుసు ప్రవర్తన**

**7-వైన్స్ షాపుపై కేసుల నమోదు చేసిన వైనం**

**నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో వైన్స్‌ల నిర్వహణ**

**అర్ధ రాత్రి కూడా బార్లు**

2లో..



















# స్థానిక సమరం పై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ స్నిగల్ ఇచ్చిందనే వార్తతో నేతలు కుషి అవుతున్నారు. సీఎం ఆదేశ్యాలతో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే వార్తతో నేతలు కుషి అవుతున్నారు. సీఎం ఆదేశాలతో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను మొదలుపెట్టింది. గ్రామపంచాయితీల్లో వార్డు మ్యాపింగ్, వార్డుల వారీగా ఓట్ల జాబితా తయారీ కోసం డాటా ఎంట్రీ ఆపరేటర్ల (డీఈవో) శిక్షణ షెడ్యూలు రెండురోజుల క్రితం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ప్రతి జిల్లా నుంచి ఐదుగురు ఆపరేటర్లుకు హైదరాబాదులోని డా॥ మర్రి చెన్నారెడ్డి మానవ వనరులు అభివృద్ధి సంస్థలో వీరికి శిక్షణ ఇస్తారు. శిక్షణ మిగిసిన అనంతరం వీరు తిరిగి ఆయా జిల్లాలోని మండలాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది.

**సర్పంచులు లేక గ్రామాల్లో పడకేసిన పాలన :**

ములుగు జిల్లాలో మంగపేట మండలం ( ఈ మండలంఓ స్థాని సంస్థల ఎన్నికలు జరగలేదు.) తప్ప మిగిలిన అన్ని మండలాల గ్రామ పంచాయితీల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 1న సర్పంచులు, పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. అదే నెల 2 నుంచి పంచాయితీల్లో ఃరత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ప్రత్యేక అధికారులు తమ శాఖపమైన సొంత విధులతో పాటు పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ప్రత్యేక అధికారులు తమ శాఖపరమైన సొంత విధులతో పాటు పంచాయితీల్లో సర్పంచుల స్థానంలో అదనంగా పనిచేయాల్సి రావడంతో పాలన గాడి తప్పింది. ప్రత్యేక అధికారులు నామమాత్రంగా గ్రామ పంచాయితీలో సమస్యలను పట్టించుకోవడంతో గ్రామాలు అనేక సమస్యలు పేరుకుపోయాయి. చుట్టపు చూపుగా వచ్చి పోతున్నప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయితీలకు ఒరిగేదేమిలేదు. ఇదే అదనుగా కార్యదర్శులు పలు మార్గాలలో గ్రామపంచాయితీ నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. మరోపక్క పంచాయితీలలోనిధులు లేవని,నిర్వహణ ఖర్చుల కోసం తమ సొంత డబ్బులు ఖర్చుపెడుతున్నామనే వాదన వినపడుతోంది.

**సర్పంచ్ పదవికి పెరుగుతున్న క్రేజ్ :**

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచేందుకు యువత ఉత్సాహంగా ఉంది. సర్పంచ్ సీటును చేజిక్కించుకునేందుకు ఇప్పటినుంచే రంగం చేసుకుంటున్నారు. ఈ సారి జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో సగానికంటే ఎక్కువ స్థానాల్లో యువ నాయకత్వమే బరిలోకి దిగే అవకాశం కనిపిస్తున్నది. పోటీకి ఆసక్తి చూపుతున్న పలువురు ఇప్పటికే గ్రామ స్థాయిలో చిన్న చిన్న కార్యక్రమాలతో తమ ఉనికిని చాటుతున్నారు. నిత్యం జనంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు పల్లెల్లోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఓటర్లను ప్రభావితం చేసే నేతలను ఎలా గుప్పిట్లో పెట్టుకోవాలని వ్యూహ రచనలు చేస్తున్నారు. ఎక్కడా తమ మనస్సులో మాట బయట పెట్టడం లేదు. రిజర్వేషన్ తమకు అనుకూలిస్తుందో లేదోనని ఆశావహులను ఆందోళనకు గురిచేస్తుండడమే మరోకారణం. రిజర్వేషన్ తమకు కలిసొస్తే అప్పుడు నేరుగా రంగంలోకి దిగాలని ఆలోచిస్తున్నారు. కొత్తగా రాజకీయాల్లోకి అడుగుపెట్టన యువత పాత తరం నాయకులను ఎలా ఎదుర్కోవాలా అని యోచిస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యేవరకు ఆశావహులందరూ కూడా సర్వత్ర ఉత్కంఠతగా ఉండాల్సిందే.

# అంతా మా ఇష్టం!



**(మొదటి పేజీ తరువాయి..)**

లేదంటూ వైన్సు షాపుల యజమానుల తీరు వరంగల్ జిల్లాలో విస్తుగొలిపే విధంగా ఉంది. ఇటీవల వర్ధన్నపే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా ఇద్దరు ఎస్ఐలు రాగా, అందులో ఓ మహిళా ఎస్ఐ వర్ధన్నపేట పట్టణంలోని మద్యం షాపుకు తనిఖీకు వెళ్లింది. దీంతో అక్కడి వైన్స్ షాపు యజమానులు ఆమె పట్ల ఆఫీసర్ విషయాన్ని మరిచి నువ్వెవరంటూ సబోధించటన్లు సమాచారం. దీనిపై ఆగ్రహించిన సదు అధికారిణి వైన్స్ షాపుపై ఎక్సైజ్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసినట్లు సమాచారం. దీంతో ఉన్నతాధికారుల నుండి మండల అధికారుల వరకు మామూళ్లు – ఇప్పుడు వల్లనే వైన్ నిర్వాహకులు ఇంతకు బరితెగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్టు లేక సగమే మామూళ్లు.. వర్ధన్నపేట మండలంలో బుట్లు షాపులకు వైన్స్ యజమానులు మద్యం సరఫరా చేయడం లేదు. గతంలో ఆటోల్లో తీసుకొని వెళ్లి బెల్టు షాపుల ఇంటి వ్ద అమ్మేవారు. ఇప్పుడు దానిని షాపులు ప్రారంభమైన నాటి నుండి నిర్వహించడంలేదు. దీంతో పాపం అధికారులకు నెలనెలా ఇచ్చేమామూళ్లలో కోత విదించారట. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయడం లేనందున సగమే ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు. దీనికి తోడు ఉన్నతాధికారులకు, ఇతర ప్రత్యే అధికారులకు సైతం మావ సళ్లు సగమే ఇసిఉ్తన్నట్లు చెబుతున్నారు. దీంతో వైన్స్ యజమానుల పట్ల సైతం అధికారులు గుర్రుగా ఉన్నారు. బెల్టు షాపులు నడపమని ఏ అధికారి, ఏప్రభుత్వం అధికారికంగా చ,ఎప్పదని షరా మామూలుగా నడుస్తాయని చెప్పిన వైన్స్ యజమానులు నడపమని చెపుతూ ఎక్సైజ్ అధికారులకు జలక్ ఇస్తున్నారు.

**బారు కుళా :**

వర్ధన్నపేటలో నడుస్తున్న బార్లు 24 గంటల పాటు కుళ్లాగా నడుస్తున్నట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. మధ్యరాత్రి వెళ్లి మారు తలుపు తడితే చాలు మద్యం లభించుస్తుందని. బారు సైతం బెల్టు షాపులను తలదన్నేలా ఉన్నాయని పట్టణవాసులు, వ వైద్యం ప్రియులు మాట్లాడుకుంటున్నారు. దీనికి తోడు వైన్ షాపులు ఆమె అమ్మే ధరలకే భార్లలో మద్యం లభించడంతో స్థానికులు బారులోకి వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. ఎక్సైజ్ అధికారులు నిద్రమత్తు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో "బి ఇటు వైన్సులు అటు బాటు ఇష్టానుసారంగా నడపడంపట్ల పలునిబంధనలు పాతర.

వర్ధన్నపేట మునిసిపాలిటీ పరిధిలో నడుస్తున్న వైన్స్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. ఈ విషయాన్ని బారు షాపుల యజమానులు సైతం ఎన్నో సార్లు ఎక్సైజ్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతి లేకుండా వైన్స్ షాపుల వెనకాల పర్మింట్ రూంల పేరిట సిట్టింగులు ఏర్పాటు చేసి మద్యం తాగిస్తున్నారు. బార్టు ఉన్న చోట వైన్స్‌లకు సిట్టింగులకు అనుమతులు ఇవ్వొద్దనే నిబంధన ఉంది. పర్మింట్ రూంలో కేవలం మద్యం ప్రియులు నిలబడి మాత్రమే మద్యం సేవించాలి. కానీ కుర్చీలు, బల్లాలు వేసి యదేచ్ఛగా షాపులను నడుపుతున్నారు. దీనికి తోడు ఇష్టానుసారంగా తినుబండారాల దుకాణాలు ఏర్పాటు చేసి వాటికి క్యాంటీన్లనీ చెప్పుతూ నాసిరకమైన పదార్థాలు తయారు చేస్తున్నారు. పట్టణంలోని మద్యం షాపుల్లో మద్యం ప్రియులు మలమూత్ర విసర్జాలు చేసేందకు ఏర్పాటు లేకపోవడం కొసమెరుపు. ఇష్టానుసారంగా మూత్ర విసర్జన చేయడంతో చుట్టు ప్రక్కల గృహ నివాసాల ప్రజలు తీవ్ర ఇవ్వందులు పడుతున్నారు. అనుమతులు పొందే మంఉదు అన్నీ ఉన్నాయని చూపే వైన్స్ యజమానులు నిర్వహణలో మాత్రం అవి కండ్లకు కనిపించడం లేదు. అపరిశుభ్రత ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలు నిలపడు, నిబంధనలకు విరుదంగా ఆరుబయటే మద్యం సేవించడం తమకు నచ్చిన విధంగా ఉదయం ఆలస్యంగా షాపులు తీయుడు. రాత్రి ఆలస్యంగా మూసివేయడం పరి పోటిగా మారింది. ఇవ్వన్నీ తెలిసి కూడా ఎక్సైజ్ అధికారులు కనీస షాపుల నిర్వహణ ఎలా ఉందో పరిశీలన కాదు కదా, ప్రశ్నించడం కూడా మానేసారు. నెలానెలా వారిరి వచ్చే మామూళ్ళు సరిగా వస్తే చాలనుకుంటున్నారట. అందుకే మద్యం ప్రియులకు ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా ఇతర వ్యక్తులకు ఇబ్బందులు కలిగిన వైన్స్ యజమానులు సదరు ప్రశ్నించిన ఐయంజి వృత్తుల పై ఒంటి కాలుతో చేస్తున్నారు.





# కాలు జారితే బురదలో పడ్డట్లే...!

**బురదమయంగా శనిగకుంట తండ రోడ్డు**

**రోడ్లు వేస్తున్నామంటారు...**

**అధికారులకు ఈలాంటి రోడ్డు కనిపించవా....?**

**నెల్లికుదురు,జూలై 29, ప్రభాతవార్త**

ఏ ప్రభుత్వాలు ఉన్నా,ప్రభుత్వాలు మారినా,తండావాసుల సమస్యలను పట్టించుకునే వారేవ్వరని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు..? ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికోసం కోట్లాధి ప్రత్యేక నిదులను కేటాయించి తండాలకు లింక్‌రోడ్లు వేయడం,రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడం,తాగు నీరు,విద్యుత్ సౌకర్యం వంటి కనీస అవసరాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు పోతున్నామని ప్రభుత్వాలు చెప్తుతుంటాయి,నేడు మనం ఉన్నచోటు నుండి ఎక్కడెక్కడో ఖండాలు,ఖండాంతరాలు దాటిఉన్న వారితో క్షణంలో ఇంటర్నెట్ ద్వార ఒక్కరిని ఒక్కరు చూసుకుంటూ అరచేతిలో సెల్లుల ద్వార బాగోగులు తెల్సుకుంటూ,మాట్లాడుకుంటున్న నేటి రోజుల్లో వానాకాలం వస్తే తండాకు కనీసం నడిచిపోలేని పరిస్థితిని చూస్తే ఎంత దయనీయంగా ఉందో ప్రభుత్వాలు,పాలకులు అర్థం చేసుకోవాలి.వివరాల్లోకి వెళితే....మండలంలోని మేచరాజుపల్లి గ్రామశివారు తూర్పు చెరువుకట్ట చివర నుండి శనిగకుంట తండాకు వెళ్ళె రహదారి ఇటీవల కురిసిన చిన్నపాటి చెదురుమదురు వర్షానికి మట్టికరిగి బురుదగా తయారై కాలుతీసి,కాలు మరొచోట వేయలేని పరిస్దితి నెలకొందని పలువురు తండా వాసులు,యువజన సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు.ఈ సందర్భంగా యూత్‌నాయకుడు నక్క హరీష్ యాదవ్ మాట్లాడుతూ..ఈ దారిగుండా నిత్యం రైతులు,రైతు కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుంటారని,అడవికి వెళ్ళు దారికూడ ఇదే కావడంతో గొర్రెలు,మేఖలు,డప్పింగ్ యార్డుకు వెళ్ళడానికి,దీనికి తోడు శనిగకుంటా తండానుండి ప్రతి రోజు విద్యార్థులు మేచరాజుపల్లి పాఠశాలకు రావడానికి దారి ఇదే కావడంతో కాలు జారితే బురధలో పడ్డట్లే అరోజు పాఠశాలకు వెళ్ళడం బందే అన్నట్లు చిన్నారి విద్యార్దులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరిజన అభివృద్దిని కాంక్షించే ప్రభత్వం,ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి శనిగకుంట తండాకు రొడ్డు నిర్మాణం చేపట్టి బురుధరోడ్డు ఇబ్బందులను తొలగించాలని తండావాసులు,యువజన సంఘాలు,మేచరాజు పల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రాయలకు ఘన సన్మానం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గ్రానైట్ ఆసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావును ఖమ్మం గ్రానైట్స్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం ఆసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించబడటం సంతోషకరం అన్నారు. రాయల అండదండలు గ్రానైట్ రంగానికి ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారు, ఏ.నరేందర్, అసోసియేషన్ అద్యక్షులు కిషన్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జానీ, నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ కావాలంటే పక్క గ్రామానికి వెళ్లాల్సిందే

## సిగ్నల్ ప్రాబ్లం అంటున్న పోస్టు మాస్టర్

*గూడూరు, జూలై 29, ప్రభాతవార్త*

తమ ఊళ్లో పోస్టాఫీస్ ఉన్నా ఆసరా పెన్షన్ కావాలంటే పక్క గ్రామానికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన పలువురు ఆసరా లబ్దిదారులు వాపోతున్నారు. సీతానాగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస ప్రాంతాలకు చెందిన సుమారు నాలుగు వందల మంది ఆసరా లబ్దిదారులు ఉన్నారు. వీరంతా ప్రతి నెల తమ పెన్షన్లు తీసుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. బయోమెట్రిక్ మిషన్ ద్వారా జరిగే పెన్షన్ల చెల్లింపులు సిగ్నల్ సరిగా ఉండని కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఈ గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారిపై ఉన్న భూపతిపేట గ్రామానికి వెళితే తప్ప సిగ్నల్ సరిగా ఉండడం లేదని ఆ గ్రామ పోస్టుమాస్టర్ చెపుతున్నారు. వృద్దులు, వికలాంగులు పెన్షన్ కోసం అంతదూరం రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని, సిగ్నల్ సరిగా అందక సీతానాగారం గ్రామంలో పెన్షన్ల చెల్లింపుకు పొద్దంతా ఎదురు చూస్తూ



ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు. భూపతిపేట గ్రామంలో ఉన్న రెండు నెట్వర్క్ కంపెనీలకు చెందిన టవర్స్ ఉన్నాయని అక్కడికి వెళితేనే బయోమెట్రిక్ మిషన్‌కు సిగ్నల్ అందుతున్నదని తెలిపారు. నాలుగైదు మాసాలుగా ఇదే పరిస్థితి ఉందని, పెన్షన్ల చెల్లింపులు సక్రమంగా జరిగేందుకు సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీతానాగారం గ్రామ ఆసరా పెన్షన్‌దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-బిజెపి వరంగల్ పార్లమెంటరీ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి**

*పరకాల, జూలై 29, ప్రభాతవార్త*

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బిజెపి వరంగల్ పార్లమెంటరీ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు నాయకులెప్పుడు కూడా ప్రజల్లో ఉండాలని ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. అలాయితేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రేషన్ కార్డు, నిబంధన విధిస్తూ ప్రభుత్వం తప్పించుకునే యోచనలో ఉందన్నారు. కా ర్యకర్తలు, నాయకులు ప్రజల వద్ద కు వెళ్లి ( పజా సమస్యలను పరిష్కారం కోసం పాటు పడ లన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా పనిచేసిన




వారికి ఎన్నికల్లో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. 10 సంవత్సరాలలో గత కేసిఆర్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. 10 సంవత్సరాలలో గత కేసిఆర్ ప్రభుత్వం విఫలం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టణంలోని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా ఓట్ల శాతం పెరిగిందన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ, ప్రభుత్వ వైఫల్యాల మీద పోరాటం చేస్తూ రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి, ప్రజల యొక్క నమ్మకాన్ని మనం చెరుకుంటే మనదే విసయం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జడ్పిటిసిలను గెలిస్తే వచ్చే ఎన్నికలలో పునాధి పడుతుందని పేర్కొన్నారు. బిజెపి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగిస ంతోష్‌కుమార్, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్య నాం ాయణరావు, రాష్ట్ర నాయకులు దేవు నూరు మేఘనాథ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఆం పి.జయంత్‌లాల్, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, జాతీయకౌన్సిలర్ మేకల రాజవీరు, పరకాల మండల అధనక్షుడు ముష్క దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్‌కుమార్, జంగి రాజేందర్రావు, పరకాల ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్త రాజభద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్‌కుమార్, నాగారం మాజీ సర్పంచ్ మాచ ోబోయిన బాబన్న, మాజీ కౌన్సిలర్లు, దగ్గు విజేందర్రావు, మామిళ్లపల్లి సారంగపాణి, బండి రవి, నాయకులు, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరచారి, మిడిదొడ్డి నరేష్, సంఘ పురుషోత్తం, బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు**

*పరకాల, జూలై 29, ప్రభాతవార్త*

నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు అన్నారు. సోమవారం పరకాల మండలంలోని పోచారం ప్రాథమికోన్నత పాఠశాలలో పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో అంజనేయులు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పించేటువంటి వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని ఉపాధ్యాయుల ద్వారానే ఏదైనా మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన సందర్భంలో విద్యార్థులు ప్రేమ అభిమానంతో వీడ్కోలు ఇస్తారని ఇలాంటి వీడ్కోలు ఏ శాఖలో దొరకని కొనియాడారు. పాఠశాలలో 12 సంవత్సరాలు విశేష సేవలు అందించి పోదన్నతిపై పిఎస్ ప్రధానోపాధ్యాయులుగా మాదన్నపేట పాఠశాలకు వెళ్లిన కామగోని రాంబాబు, ఆర్.గోవర్ధన్,అజ్మీర రాజారాం, యార వీరయ్య, పోశాల శ్రీలత, ఆఫీస్ సబార్డినేట్, ఉప్పుజ్యోతిని పూలమాలలు, శాలువాలు, మెమొంటోల ద్వారా ఘనంగా సత్కరించారు. అనంతరం పరకాల మండల ఎంఈవో రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలో ఉంటారని విద్యార్థులతో మమేకమై ఉండిచక్కని విద్యాబోధన చేస్తే జీవితంలో ఎప్పుడు మరువబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అదికారి నామాని సాంబయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు కే.మోహన్, కే.మమత, డి.మోహన్, జి.సుదర్శన్, అనురాధ, సీఆర్పీలు, మాజీ ఎంపిటీసీ కోరె రమేష్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



*గూడూరు, జూలై 29, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఆకుల శ్రీదేవి ఇటీవల మృతి చెందగా అక్కడి యంగ్ ఇండియా సేవాసమితి ప్రతినిధులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు సోమవారం వారి ఇంటికి వెళ్లిన యంగ్ఇండియా సేవాసమితి ప్రతినిధులు తమ వంతు సాయంగా అరక్వింటా బియ్యం ఆ కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, సెగ్గం కృష్ణ, గండు వేణుకుమార్, మైదం రాజు, ఆకుల రమేష్, మైదం వెంకన్న, తోట వెంకన్న, ఆకుల వెంకన్న, ఆకుల భిక్షం, దిగోజు శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణి

*కేసముద్రం, జూలై 29, ప్రభాతవార్త*

కేసముద్రం శివారు సబ్‌స్టేషన్‌తండాలోని విద్యార్థులకు అదే తండాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు వాంకుడోతు తరుణ్‌నాయక్ నోటు బుక్కులను ఉచితంగా పంపిణి చేసారు. రాష్ట్ర ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ జీవన్‌లాల్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన అభిమానిగా ఉన్న తరుణ్‌నాయక్ ఈ కార్యక్రమం చేపట్టారు. తండాకు చెందిన విద్యార్థులకు నోట్‌బుక్స్‌తో పాటు పెన్నులు, పలకలు, పెన్సిల్స్ అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌కంట్యాక్స్ కమీషనర్ జీవన్‌లాల్ పుట్టినరోజును విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పిల్లలందరితో ఫోన్ ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పించినట్లు తెలిపారు.

# గుడిసెవాసులకు ఇంటిపట్టాలు ఇవ్వాలి

*కేసముద్రంరూరల్, జూలై 29, ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపియం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిశాల వెంకన్న కోరారు. సోమవారం జాన్‌పాట్ జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు అందజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామిల మేరకు భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని, మహిళలకు నెలకు రూ.2500ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సరిత, లక్ష్మిపతి, సంపత్, జ్యోతి, శారధ, కళావతి, నర్సమ్మ, రజిత, ఉపేందర్, వెంకన్న, మురళి తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగికి
# విశ్వ విఖ్యాత గౌతమి బంగారు నంది పురస్కారం

*కాటారం, జూలై 29, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగి కవి రచయిత గాయకులు సాహితీ వేత్త శ్రీ పుల్లూరి నాగేశ్వర్‌కి విశ్వ విఖ్యాత ఆర్ట్ అండ్ కల్చరల్ అకాడమీ శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ సేవా సమితి మంత్రపురి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారము భాగ్యనగరం వేదికగా శ్రీ త్యాగరాజ గాన సభ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కళాక్షేత్రంలో కళా సాహితీ విద్య వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న మహానుభావులను గుర్తించి జాతీయ స్థాయిలో విశ్వ విఖ్యాత బంగారు నది, మయూర, ఐకాన్ కీర్తి పురస్కారాలు-2024 ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సత్ కార్యక్రమంలో భాగంగా పుల్లూరి నాగేశ్వర్‌ని కళా సాహితీ రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి విశ్వ విఖ్యాత గౌతమి



బంగారు నంది, పురస్కార రాజపత్రం శాలువాతో ఘనంగా సత్కరించి పురస్కారం అందజేశారు. ఈ సత్ కార్యక్రమంలో యస్ వి ఆర్ డిజిటల్ ఫోటోగ్రఫీ అధినేత వేల్పుల వెంకటేష్, శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ నిర్వాహక అధ్యక్షులు ఆకుల విద్యాసాగర్ గురూజీ, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ, కవి, రచయిత మాడుగుల భాస్కర శర్మ, కవి విమర్శకులు వైరాగ్యం ప్రభాకర్, గోల్డ్ మెన్ సోదరులు ప్రముక వ్యాపార వేత్త కొత్త శ్రీనివాస్, ప్రముఖ పర్యావరణ వేత్తలు పిట్టల దొరబాబు, బుల్లితెర నటి హంస, మన మంథని యూట్యూబ్ ఛానెల్ నిర్వాహకులు అవధానుల ప్రసాద్‌తో పాటు తదితరులు ప్రముఖులు చేతుల మీదుగా విశిష్టమైన శ్రీ గౌతమేశ్వర జాతీయ నంది పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని కవి పుల్లూరి నాగేశ్వర్ తెలియజేస్తూ సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.




## మిత్రుడికి సహచరుల ఆర్థిక సహాయం

*చిట్యాల, జూలై 29, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్య తాడిచెట్టు నుండి పడి తీవ్ర గాయాలపాలై గత ఏడాదిన్నరగా మంచం పట్టాడు. అతడి దీనస్థితిని తెలుసుకున్న అతడి బాల్య స్నేహితులు ఒడేల రాజు, మాదాసు నాగరాజు, దేవేందర్‌లు స్పందించి గట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామస్తులు స్పందించి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## మహేష్‌కు గౌతమి నంది అవార్డు

*కాళేశ్వరం, జూలై 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో డోలు వాయిద్య కారుడుగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న చిలుముల మహేష్‌కు హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభ ఆడిటోరియంలో ఆదివారం శ్రీ గౌతమేశ్వర గో సంరక్షణ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని కళా రంగంలో ప్రతిభను చాటిన చిలుముల మహేష్‌కు గౌతమేశ్వర్ గోసంరక్షణ చైర్మన్ ఆకుల విద్యాసాగర్, ఎస్వీఆర్ వెంకటేష్, చేతుల మీదుగా జాతీయస్థాయి గౌతమి బంగారు నంది అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అవధానుల ప్రసాద్, నృత్యకారుని దేవి, చీమల కోటీశ్వరీ, హంస గోల్డ్‌మాన్ దుర్గం చిన్నయ్య, కవి రచయిత భాస్కర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు పట్ల కాళేశ్వరం గ్రామస్తులు ఆలయ సిబ్బంది పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్‌ఓసి అందజేత

### -కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు

*మల్హర్‌రావు, జూలై 29, ప్రభాతవార్త*



మండలంలోని అన్సన్‌పల్లి గ్రామానికి చెందిన భూక్య కన్న నాయక్ కాలు సమస్యకి సంబంధించిన నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ. 1,25,000 వేల ఎల్‌వోసి మంజూరు చేయించి మంత్రి సహాయకులు సోమవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సేవాలాల్ సేవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

*చిట్యాల, జూలై 29, ప్రభాతవార్త*



ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆగస్టు 9న నిర్వహించనున్న సేవాలాల్‌సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు లావుడ్య రాజునాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఎస్ఐ శ్రావణ్ కుమార్, శ్యాఖాన్‌లు ఆవిష్కరించారు. ఆదివాసి గిరిజనుల హక్కుల సాధన కోసం నిర్వహించే మహాసభకు ఆదివాసి, గిరిజనుల హక్కుల సాధన కోసం నిర్వహించే హహాసభకు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శారదబాయి, జిల్లా ప్రధానకార్యదర్శి గుగులోత్ బాలు నాయక్, ఉపాధ్యక్షుడు ధరావత్ రాజు, మహిళ మండల అధ్యక్షురాలు పార్వతీ భాయ్ సమ్మయ్య నాయక్, రాకేష్ నాయక్, పూర్ణ కవిత మొగిలి, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## అడుగడుగునా పోలీసుల తనిఖీలు

*కాటారం, జూలై 29, ప్రభాతవార్త*



మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు అడుగడుగునా విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యలో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. కాటారం మండలకేంద్రంలో కాటారం సిఐ నాగార్జునరావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిచే వచ్చిపోయే వాహనాలను నిలువరించి వారి వివరాలను కనుక్కొవడంతోపాటు వాహనాల యొక్క సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల వద్ద నుండి వివరాలు సేకరించి ప్రశ్నించి వదిలేశారు. గ్రామాలలో మావోయిస్టు కదలికలు ఏర్పడితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## సామాన్యులకో న్యాయం...కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకో న్యాయమా..?

### -మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ

### అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ

*కాళేశ్వరం, జూలై 29, ప్రభాతవార్త*



దక్షిణ కాశీగా పేరు గాంచిన కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో సామాన్యులకు ఒన్యాయం, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు మరో న్యాయమా అన్నట్లుగా ఉందని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భాస్కర్ వెంకటరమణ అన్నారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సహా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర నేతలు కలిసి కాళేశ్వరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంలో జరిగిన ప్రోటోకాల్ వివాదం చిలికి చిలికి గాలివానలాగా మారుతుంది. కాళేశ్వరం దేవస్థానం అధికారులు మార్గదర్శకాలను పాటించకుండా వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ జరిపించాలని భాస్కర్ వెంకటరమణ డిమాండ్ చేశారు. అందుకు బాధ్యులైన వారిపై సత్వరమే చర్యలు చేపట్టాలని, మరోసారి ఆలయంలో ప్రోటోకాల్ వివాదాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కాళేశ్వర దేవస్థానం గర్భ గుడిలోకి ఎవరైనా లుంగీ పంచపైనే కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవాలి. కానీ, శుక్రవారం రోజున కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు మాత్రం షర్ట్, పాయింట్లపై వెళ్లి దర్శనం చేసుకోవడం ఎంత వరకు సమంజసమని వెంకటరమణ ప్రశ్నించారు. సామాన్య భక్తులకు ఒకలా, రాజకీయ నాయకులకు మరో విధంగా దర్శనం చేపించడం ఎంత వరకు సబబు అని అన్నారు. కాళేశ్వరం దేవస్థానంలో మార్గదర్శకాలను పాటించని అధికారులపై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, ముఖ్యమంత్రి కార్యాలయంకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే దేవాదాయ కమిషనర్ పూర్తిస్థాయి విచారణ జరిపి, కాళేశ్వరం దేవస్థానం ఈవో, సూపరింటెండెంట్, ఇతర అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ డిమాండ్ చేశారు.

## వార్తకు స్పందన

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



హనుమకొండ ఆర్టీసి బస్టాండ్! లేక పందుల దొడ్డా? అన్న ప్రభాతవార్త పత్రికలో సోమవారం వెలువడిన కథనానికి స్పందించిన ఆర్టీసి అధికారులు హుటాహుటిన హన్మకొండ బస్టాండ్‌లోని బురదమయమై ఉన్న ప్రాంతాన్ని జెసిబితో బురదను తొలగించి సన్నకంకర, మట్టి పోసి రోలర్‌తో పూర్తిగా చదును చేసి బాగు చేశారు. అధికారులు బస్టాండ్‌ను బాగు చేయించడంతో ప్రజలు ప్రయాణికులు, వరంగల్ 2 డిపోకి వెళ్లే బస్సుల డ్రైవర్లు కండక్టర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసి అధికారులు బురదమయమైన బస్టాండ్‌ను బాగు చేయడంతో ప్రయాణికులు బస్సు డ్రైవర్లు కండక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

# ఏజెన్సీలో టెన్షన్ ... టెన్షన్ ....!

**ఉత్తర తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మావోల పిలుపు**

**దామెరతోగు, రంగాపురం ఎన్ కౌంటర్ బూటకమని హెచ్చరిక**

**ఒక వైపు ఏజెన్సీ అడవుల్లో మావోల సంస్మరణ సభలు**

**మరొక వైపు బంద్‌ను కట్టడికై రహదారుల దిగ్బంధం**

**అడుగడుగునా పోలీసుల వాహనాలు తనిఖీలు**

**టార్గెట్‌లను అప్రమత్తం చేసిన పోలీస్ అధికారులు**



*మేడారం,జూలై 29, ప్రభాతవార్త:*
ఏజెన్సీలో టెన్షన్ ... టెన్షన్ నెలకొంది. ఈ నెల 28 నుండి మావోయిస్టుల సంస్మరణ సభలను నిర్వహిస్తున్న విషయం విధితమే. విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఇదిలా ఉండగా, వారోత్సవాలను అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ బాస్ శబరీష్ తన దైన శైలిలో బలగాలను అడవుల్లో మోహరింపజేశారు. చెట్టు, పుట్ట అనకుండా జల్లెడ పడుతున్నారు. మావోయిస్టుల కాలిబాటల్లో బాంబ్‌లు అమర్చుతున్న దృష్ట్యా వెనుదిరిగారు. వారోత్సవాలకు ఒక రోజు ముందుగానే దామెర తోగు, రంగాపురం అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల సంఘటనతో రాష్ట్రంలోనే కలకలం రేపింది. ఈ సంఘటన జీర్ణించుకోని మావోయిస్టులు ముందు రోజుగా భూపాలపల్లి, ములుగు జిల్లాల బంద్‌కు పిలుపునిచ్చారు. వారోత్సవాల మూడవ రోజున మావోయిస్టు పార్టీ ఉత్తర తెలంగాణ బంద్‌కు పిలుపునివ్వడంతో అంతా అప్రమత్తమైయ్యారు. ఇటు ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం పరిధిలోని బయ్యక్కపేట భూపాలపల్లిని ఆనుకొని ఉంటుంది. దట్టమైన అడవులు ఉంటాయి. భద్రాద్రి కొత్తగూడెంజిల్లాకు సరిహద్దులోని రంగాపురం, దామెరతోగు ఏరియాలో కూడా భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రధాన రోడ్ల వెంబడి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే విచారించి వదిలేస్తున్నారు. మావోయిస్టులకు టార్గెట్‌గా ఉన్నటువంటి రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులను గ్రామాల నుండి పట్టణాలకు పంపించారు. ఎన్ని అడ్డంకులైనా వారోత్సవాలను అడ్డుకునే క్రమంలో పోలీసులున్నారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తామని మావోస్టులు పట్టుదలగా ఉన్నారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారనే విషయం విస్తృతంగా వ్యాపించింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమై గొత్తెకోయ గూడెంలపై నిఘా పెట్టారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో భయం గుప్పెట్లో ఏజెన్సీ ప్రజలున్నారు.





## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మం గళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఆత్మీయ సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :**
పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులగా పని చేస్తూ పదోన్నతిపొందిన, ప్రభుత్వ కళాశాలలో పని చేస్తూ లెక్చరర్లుగా రెగ్యూలరైన సందర్భంగా సోమవారం ఉపాధ్యాయులను, లెక్చరర్లకు అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మణుగూరులోని గుట్టమల్లారం అర్బన్ పార్కు నందు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు బూర్గుల శేఖర్, వేర్పుల రవికుమార్, లెక్చరర్లు పెరుమాళ్ల కృష్ణ, బూర్గుల సురేష్, కిరణ్‌లను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు దామల్ల వెంకన్న, రమేష్, సురేష్, నరేష్, రఘు, కిట్టు, స్వరూపా రాణి, జి.వెంకటరత్నం, సతీష్, కల్పన పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు చర్ల రోడ్డులోని నన్నపనేని పాఠశాల నందు పునరావాసకేంద్రాన్ని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే డా.తెల్లం చరవాణి ద్వారా వరద నిర్వాసితులతో మాట్లాడారు. భోజనం, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉన్నా, వసతి సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయా అని ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే విదంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, బత్తుల శ్రీను, ఒగ్గే రమణ పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో అనుమానితులను ప్రశ్నిస్తున్న పోలీసులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలలో సోమవారం పోలీసులు ముమ్మర వాహన తనిఖీలను చేపట్టారు. సీఐ అశోక్‌బాబు ఆదేశాలతో దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాలలో వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అనుమానితులను ప్రశ్నిస్తు న్నారు. ఈ నెల 28 నుంచి ఆగష్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాలలో సందర్భంగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ జరగకుండా శాంతి భద్రతలు కాపాడడంలో దుమ్ముగూడెం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.



దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో ఎవరైనా అనుమానితులు సంచరించినట్లు కనపడితే దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించాలని సీఐ అశోక్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :**
ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలో సైబర్ క్రైమ్, కొత్త చట్టాలు, డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులకు చెప్పరాదని, మెస్సేజ్‌లు, ఓటీపీలు, ఓఎల్‌ఎక్స్, పేటీఎం, గూగూగల్ పే, ఫోన్‌ఫే, కేవైసీతోపాటు లోన్ యాప్‌ల పేరుతో వచ్చే మెస్సేజ్‌లకు స్పందించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారాలకు 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**తెలుగు వెలుగు సాహితీ వేదిక**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 27, ప్రభాతవార్త :*
తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ కాళోజీ తెలుగు ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవాలు, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకోవాలి వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుండి జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఆగస్టు 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ ఛైర్మన్ పోలోజురాజ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్‌రావు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు దరఖాస్తు చేసుకుకోవచ్చన్నారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థలం కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, పురోహితం, సైన్స్ అండ్ టెక్నాలజీ, యోగ, డోలక్, హార్మోనియం, భజన, సామాజి సేవా, క్రీడలు, షార్ట్ ఫిలం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులతో పాటు వివిద రంగాల్లో పనిచేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9100174351, 9441261585 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఎంపికైన పురస్కార గ్రహీతలకు సెప్టెంబర్ 1న ఆంధ్రప్రదేశలోని విజయవాడలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాలను ప్రధానం చేయనను్నట్లు వారు తెలిపారు.

# రూ. 9 లక్షలతో మోరంచ పూడిక తీత పనులు





**రైతులకు సాఫుగా వెళ్లనున్న సాగునీరు**
**మంత్రి సీతక్క చొరవతో కలెక్టర్ నిధులు**
**బ్యాలెన్స్ వర్క్ చేయిస్తున్న కాంట్రాక్టర్**
**పనులను పర్యవేక్షించిన డీఈ రవీందర్ రెడ్డి**

***ములుగు, జూలై 29, ప్రభాతవార్త :***

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు మోరంచ కానా నుండి ఉన్న కాలువను ఉన్న సుమారు 2.20 కి.మీ దూరాన్ని సుమారు రూ. 9 లక్షలతో పూడిక జేసీబిలు, కూలీలతో చెట్ల తొలగింపు పనులు చేపడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాని ఈ కాలువ పూడిక తీత పనులు కాంగ్రేస్ ప్రభుత్వం హయాంలో జరుగుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.., రామప్ప సరస్సు టవర్ స్లూయిస్ మోరంచ కానా నుండి కేన్ దాటి మోరంచ వరకు కాలువ గత 20 ఏళ్లకు పైగానే పూడిక పేరుకపోవడంతో పూడిక తీతకు నోచుకోలేదు. దీనితో చెరువు నీరు సాఫుగా మోరంచ లోకి వెళ్లలేక అక్కడ ఉన్న చుట్టు పొలాలలోకి నీరు పోయి పంటలు కోత సమయంలో భూమి ఆరక రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఇటీవల రామప్పకు వచ్చిన సందర్భంగా స్థానిక రైతులు మోరంచ పూడిక తీత పనులతో రైతులకు కలిగే ఇబ్బందులను వివరించారు. దీనితో స్పందించిన మంత్రి సీతక్క కలెక్టర్ నిధుల నుండి పనులు చేయించాల్సిందిగా ఆదేశించగా సుమారు రూ. 9 లక్షలు నిధులు కేటాయించగా ఐబి అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు. ఇదే పనుల్లో మరికొంత పని బ్యాలెన్స్ ఉండటంతో అట్టి పనిని కూడా డీఈ రవీందర్ రెడ్డి సదరు కాంట్రాక్టరుతో కూలీలను పెట్టి పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా పనుల పర్యవేక్షణలో డీఈతో పాటు ఏఈ నారాయణ స్వామి, శ్రీకాంత్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న చలో హైదరాబాద్

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలి**
**వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి జంపాల రవీందర్**

***ములుగు, జూలై 29, ప్రభాతవార్త :***



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులతో చర్చించి, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో, కొడంగల్ ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పడం వల్ల, రాష్ట్రంలో 54000 వేల పాఠశాల వంట కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టేందుకు సిద్దమైనట్లు గా ఉందని, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. 22 సంవత్సరాలుగా ఈ పథకం ద్వారా వంటలు చేస్తూ, విద్యార్థులకు స్వంత డబ్బులు పెట్టి, పాఠశాలలో వంటలు చేస్తూ వంట బిల్లులు వచ్చినప్పుడు తీసుకొని నాణ్యమైన భోజనం అందిస్తూ, అనేక ప్రభుత్వాలు వచ్చిన ప్రైవేటించకుండా చూస్తూ, కార్మికులకు న్యాయం చేయాలని చూశారు. కాంగ్రేస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచకుండా హరే రామ హరే క్రిష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం చాలా అన్యాయమని తెలిపారు. ముఖ్యమంత్రి 54000 వంట కార్మికులు, వారి కుటుంబాలను రోడ్డున పడకుండా పునరాలోచన చేయాలని కోరారు. ఎన్నికల ముందు ప్రత్యేక జీవు తీసుకువచ్చి నెలకు రూ. 10 వేల వేతనం అందిస్తామని చెప్పి విస్మరించారని అన్నారు. ఈ విషయంపై వంట కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలకు సిద్దం కావాలని జంపాల రవీందర్ పిలుపునిచ్చారు.

# గ్యాస్ లీకేజీతో మంటలు ఇల్లు దగ్ధం

**రూ.1 లక్ష నగదు, బంగారం, బైక్, ఫ్రిజ్ దగ్ధం**
**50 కిలోల బియ్యం, నగదు రూ.1 వెయ్యి పంపిణీ**
**మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, ములుగు**
**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్**

***ములుగు, జూలై 29, ప్రభాతవార్త :***





గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెంలో పిట్టల నర్సయ్యకు చెందిన ఇల్లు కరంటు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోని రూ. 1 లక్ష నగదు, మోటర్ సైకిల్, ఫ్రిజ్, గ్యాస్ బండ లీకేజ్ వలన పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు ఆదేశం మేరకు బాధిత కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం, రూ. 1 వెయ్యి నగదు ఇవ్వడం జరిగింది. నర్సయ్య కుటుంబానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గోవింద్ నాయక్ ఇల్లు మంజూరు చేయిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాస రావు, వెలిశాల స్వరూప, లావుడియా రాంచందర్, బుల్లెట్ ఓదెలు, గడ్డమీది భాస్కర్, గజ్జి ఏలేందర్, తాటికొండ శ్రీనివాస్ చారి, మదికొండ రమేష్, మెడదుల వెంకన్న, ఆర్. శేఖర్, పి. సమ్మయ్య, జి. రమేష్, వార్డు మెంబర్, చంటి, గుండె సోమయ్య, డి. వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

# మారేడు గొండ చెరువు మరమ్మతు చేపట్టాలి

***వెంకటాపూర్, జూలై 29, ప్రభాతవార్త :***

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట శివారులోని మారేడు గొండ చెరువు కట్టను మరమ్మతు చేయాలని చంద్ర మౌళి ఆధ్వర్యంలో బూర్గుపేట గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి రాత్రికి రాత్రే కట్ట ఐదు చోట్ల తెగిపోయి నీరంతా వెళ్లిపోయిందని, ఈ వరదలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని తెలిపారు. కట్ట తెగిపోయిన నాటి నుండి ఇప్పటి వరకు చెరువు కింద ఆయకట్టు రైతులు మూడు పంటలు నష్టపోయారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి కట్టను మరమ్మతు చేయాలని, రైతులను ఆదుకోవాలని చంద్రమౌళి కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట బూర్గుపేట గ్రామానికి చెందిన నిరుపేద రైతులు ఉన్నారు.






## రామప్పను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

***వెంకటాపూర్, జూలై 29, ప్రభాతవార్త :***



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట సమీపంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జి.వి శ్యాం ప్రసాద్ లాల్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌ను ఆలయ పూజారులను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు నిర్వహించారు.

## 31న దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిభిరం

***వెంకటాపూర్, జూలై 29, ప్రభాతవార్త :***



ఈ నెల 31న ములుగు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రం ములుగు లో 18 సంవత్సరాలలోపు పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నామని డీఈఓ జి. పాణిని తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తప్పని సరిగా ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, సదరం సర్టిఫికేట్ యుడిఐడి కార్డు లేదా సదరం సర్టిఫికేట్ లేని వారు సమీపంలోని ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికేట్ పొంది వాటి యొక్క జిరాక్స్ కాపీలపై మండల విద్యాధికారి లేదా ప్రధానోపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ గుళ్లపెల్లి సాంబయ్య వివరించారు. వివరాలకు మీ మండలంలోని ఐఈఆర్‌పీ లను లేదా 9705856344 లో సంప్రదించాలని కోరారు.

## వీర్ల చానల్ రోడ్డు బాగుచేయండి ఇక్కడ పైపులైన్ వేయండి

***వెంకటాపూర్, జూలై 29, ప్రభాతవార్త :***



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్ప సరస్సు వీర్ల చానల్ రోడ్డు కనీస మరమ్మతులకు నోచుకోక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డంతా బురదమయంగా ఉండటంతో రైతులు పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారి మొదట్లోనే పైపు లేకపోవడంతో పెద్ద పెద్ద గుంతలు పడటంతో ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు వెళ్లే పరిస్థితి లేదు. దీనితో ఈ శివారులోకి వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే రైతులు నానా యాతన పడుతున్నారు.

# సీఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**సెల్‌ఫోన్ల రికవరీకి ప్రత్యేక టీమ్**

**పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల రికవరీ, బాధితులకు అందజేత**

**సిబ్బందిని అభినందిన ఏఎస్పీ**

*ఏటూర్‌నాగారం, జూలై 29, ప్రభాతవార్త:*

సీఈఆర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సెల్ ఫోన్ల రికవరీకి ములుగు జిల్లాలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామని, ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. ములుగు జిల్లాలోని ఆయా మండలాల్లో దొంగతనానికి, పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఏఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పోలీసులు బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ముబైల్ ఫోన్ పోగొట్టుకునా లేదా, దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ డబ్లూ డబ్ల్యూ డబ్ల్యూ. సీఈఐఆర్.జిఓవి.ఇన్ నందు బ్లాక్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

చోరికి, దొంగిలించ బడిన మొబైల్స్‌ను త్వరిత గతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్ సైట్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆవశ్యకత తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ సెల్ ఫోన్‌లను కొనేముందు అట్టి ఫోన్ యొక్క వివరాలు ఐఎంఏఐ నెంబర్లను నమోదు చేయడం ద్వారా ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందన్నారు. ఎవరికైనా సెల్ ఫోన్ దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్‌కుగానీ ఆ నెంబర్‌కు ఫోన్ చేసి అప్పగించాలని సూచించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో దొంగతానికి గురైనా, పోగొట్టుకున్న బాధితులు జెట్టి రాజు పస్ర , శరత్ మహబూబాబాద్, కిషన్ తొర్రూర్, పోచి మల్లు చల్పాక, చింత కళ్యాణ్ మంగపేట, వసంత కుమార్ ఏటూర్‌నాగారం, రాజ్ కుమార్ రామన్‌గర్, రంజిత్ కుమార్, గండేపల్లి సుకేష్, శ్రీరాములు ఏటూర్‌నాగారం, కల్తి సుగుణ పస్ర ఈ 11 మంది బాధితు లకు పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోన్లను ట్రేస్ చేసి చాకచక్యంతో వ్యవహరించి రికవరీ చేసిన కానిస్టేబుల్ హరీశ్, శ్రీనివాస్‌లను ఈసందర్బంగా ఏఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, బాదితులు పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో డీఎంహెచ్‌ఓ



**గ్రామాల్లో తిరిగి వైధ్యంపై ఆరా**

**ప్రజలకు ఆవగాహన కార్యక్రమం**

*మంగపేట జూలై29, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని మారుమూల గ్రామాలల్లో సోమవారం డీఎంహెచ్‌ఓ అప్పయ్య విస్తృతంగా పర్యటించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో మండలంలో నిర్వమజస్తున్న వైద్య శిభిరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఆరోగ్యం బాగ లేకుంటే వెంటనే వైద్యశాలకు వెళ్ళాలని సూచించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో, అదే విధంగా వ్యక్తిగత శుభ్రత కూడా అంతే ముఖ్యమన్నారు.

మంగపేట మండలంలోని శనిగకుంటలో 2వ సారి నిర్వహించిన వైద్య శిభిరాన్ని డీఎంహెచ్‌ఓ అప్పయ్య సందర్శించి మొదటి సారి నిర్వహించిన క్యాంపులో పేషంట్ల సంఖ్య, 2సారి ఎంత మంది పేషంట్‌లు చుంచుపల్లి వైధ్యాధికారి యమునను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన పరీక్షల్లో 38మందిలో 8మంది జ్వర లక్షణాలు ఉన్నాయి అందులో శేషయ్య, సమ్మయ్య అనే ఇద్దరికీ మళ్ళీ జ్వరాలు వస్తుండటాన్ని గుర్తించడం జరిగిందని వారికి ముందులు అందించారు. తర్వాత అప్పయ్య గ్రామస్తులతో, వైధ్య సిబ్బందితో కలిసి సుమారు 15ఇల్లు వాఇట పరిసరాలను సందర్శించగా ప్రతీ ఇంట్లో నీటి నిల్వలు డ్రమ్ముల్లో, రోళ్ళల్లో, బిందెల్లో, పెడలో లార్వాను కనిపెట్టి గ్రామస్తులకు చూపించి ఇవే వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ ఇతర వైరల్ ఫివర్లు వస్తున్నాయని స్వయంగా డీఎంహెచ్‌ఓ అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత 5రోజుల్లో డిలివరీ అయ్యే సంధ్య అనే గర్బిణీ ఇంటికి వెళ్ళి ఆమెను పరీక్షంచారు. వైద్యశాలకు వెళ్ళాలని ఆమెకు, ఆశా వర్కర్‌లను ఆదేశించారు. తర్వాత నర్సింహాసాగర్ హెల్త్ వెల్ సెంటర్‌ను సందర్శించి వైద్యం అందిస్తున్న తీరును అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువత వీధుల్లో, ఇంటి ముందు చెత్త పేరుకు పోయిందని వాటిని వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విషయాన్ని గ్రామ ప్రత్యేకాధికారి రవికి కూడా తెలుపడం జరిగిందని తెలిపారు. మల్లూరులో ఫస్ట్ ఎయిడ్ నిర్వహిస్తున్న ఆర్‌ఎంపీ క్లీనిక్‌ను అదే విధంగా మంగపేటలో నిర్వహిస్తున్న రక్త పరీక్ష కేంద్రాలను ఆర్‌ఎంపీ క్లీనిక్‌ను సందర్శించి వారు తీసుకుంటున్న ఫీజు వివరాలను ఎదురుగా కనిపించే విధంగా ఒక బోర్డులో పెట్టాలని సూచించారు. ఈసందర్బంగా ప్రజా సంఘాల నాయకులను, కుల సంఘాల నాయకులను కోరడం కోరారు. మీరు ప్రజలకు చేరువగా ఉంటున్నారని మీరు కూడా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిందిగా డీఎంహెచ్‌ఓ కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్‌శాఖ, ఆరోగ్య శాఖ రెండు కలిసి ఒక వైపు శానిటేషన్ మరో వైపు మెడికల్ క్యాంపులు, ఫీవర్ టెస్టులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో దోమల నివారణ, నిల్వ ఉన్న నీరు డ్రమ్ముల్లో, గుంటల్లో, టైర్లలో, ప్రతీ మూడు రోజులకు ఒక్కసారి ఉంటే తొలగించాలని సూచించారు. వైద్య సిబ్బందికీ, ఇంటి యజమానులకు, ప్రజా సంఘాల నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైధ్యులు యమున, నిఖిల్, వైశాలి, సూపర్ వైజర్ పద్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ మూడు ఆస్పత్రులకు జిల్లాలోనే కీర్తి ప్రతిష్టలు ...!

**పచ్చని చెట్లు, 24 గంటలు పేషెంట్లను కాపాడే వైద్యులు**

**అరుదైన వైద్యంతో ఓపీలో బిజిగా ఉంటున్న కాటాపురం ఆరోగ్యకేంద్రం**

**ప్రజలంటే ప్రాణంగా వైద్యం చేసే కొడిసెల వైద్యులు**

**ఏజెన్సీలో అందవేసినట్లు చేయి తిరిగిన డా.అప్పయ్య**

**మేడారం,జూలై 29, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలను వ్యాధులభారి నుండి కాపాడేందుకు గాను ఈ మూడు ఆస్పత్రులకు జిల్లాలోనే కీర్తి ప్రతిష్టలు వస్తున్నాయి. ప్రజలకు వైద్యం చేయాలంటేనే అయిష్టంగా తప్పించుకునే వారు తప్పించుకునే వారు తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకునే వారు ఉన్నారు. కానీ తాడ్వాయిలోని ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న డా. చిరంజీవి 24 గంటలు పేషెంట్లను అంటి పెట్టుకొని ఉంటారు. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్పత్రి ఉంటుంది. ప్రజలకు వైద్యం చేయడంలో దేవుడు వరం ఇచ్చిన చందంగా ఈ డాక్టర్ చేసే వైద్యం వ్యాధుల భారి నుండి ప్రజలను కాపాడుతుంది. ఇదిలా ఉండగా, ఇదే మండలంలోని కాటాపురంలోగల ఆరోగ్య కేంద్రం ప్రజల మన్ననలు పొందుతుంది. దీని పరిధిలోని 8 గ్రామ పంచాయతీల ప్రజలకు పలు రకాల అనారోగ్య సమస్యలతో గుంపులుగుంపులుగా వస్తున్న పేషెంట్లకు వైద్య పరీక్షలు చేస్తూ వైద్యులు రంజిత్ ఓపిలో బిజి బిజీగా ఉంటారు. ప్రజలకు వైద్యం చేయనదే ఆయన కాలు బయటకు కదపలేరు.మండల కేంద్రానికి దూరంగా అడవుల్లో కొడిసెల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రి వైద్యులు గౌతమ్ ప్రజలంటే ప్రాణంగా వైద్యం చేస్తుంటారు. ఉన్నతాధికారులకు నోట్లో నాలుకగా స్థానికంగానే ఉంటూ వర్షంలో తడుస్తూ ఎంత ఇబ్బదికరమైన వాతావరణం ఉన్నప్పటికీ గ్రామాలను చేరుకుంటారు. ఏజెన్సీ ప్రజలకు చిరకాల పరిచయమైన డిఎంఅండ్‌హెచ్‌వో డా. అప్పయ్య అందె వేసిన చెయ్యిగా అంటారు. చేయి తిరిగిన వైద్యులుగా అప్పయ్య పని చేస్తున్నారు. ఏజెన్సీ ప్రజలకు వైద్యం చేయడంలో ఎంతో అనుభవం ఉన్నవారు.



## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# బంద్ నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

**అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం**

*ఏటూర్‌నాగారం, జూలై 29, ప్రభాతవార్త:*



మావోయిస్టుల బంద్ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీస్ యంత్రంగా ములుగు ఎస్పీ శబరీష్, ఏటూర్‌నాగారం ఏఎ స్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్ధీన్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం విస్తృత తినిఖీలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, ములుగు జిల్లాలో సరిహద్దు లోని అటవీ ప్రాంతంలోని గుండాల మండలం, దామెరతోగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు దళ సభ్యుడు మృతి చెందాడు. దామెర తోగు ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తూ మావోయిస్టులు సోమవారం ములుగు, భూపాలపల్లి జిల్లాల బ ంద్‌కు పిలుపునిచ్చారు. బంద్ నేపథ్యంలో మావోయిస్టులు ప్రతికార చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుందని పోలీస్ బలగాలను విస్తృతంగా మోహరించి వాహనాలను విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నిస్తూ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పిఎఫ్ సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుత్తికోయలగూడెంలో వైద్య శిభిరం

*మంగపేట జూలై29, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కోమటిపల్లి సబ్ సెంటర్ పరిధిలో సోమవారం రేకులగూడెంలోని గుత్తికోయల గుంపులో మంగపేట వైధ్యురాలు వైశాలి ఆధ్వర్యంలో జ్వరంతో బాదపడుతున్న వారిని రక్త పరీక్షలు నిర్వహించి అదే విధంగా ఇంటింటికీ తిరిగి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

రేకులగూడెంలో అక్కడ ఉన్న ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అక్కడ ఉన్న వారితో కాచి చల్లార్చిన వడ పోసిన నీటిని త్రాగాలని సూచించారు. ఇంటి చుట్టు ప్రక్కల ఆవరణలో నీటి నిల్వ లేకుండా చూడాలని దోమలు కుట్టకుండా ఉండటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైశాలి సూచించారు. రేకులగూడెం కార్యకర్శి పాషాతో కలిచి వీధుల్లో యాంటీబీ లార్వా స్ప్రే చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అస్టెంట్ రవి తేజ, ఎఎన్ఎం జయలక్ష్మి, ఆశావర్కర్లు సుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రవీంద్రభారతితో జరిగే ప్రజా కలల పండుగను విజయవంతం చేయాలి

**-ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ**

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

ఆగస్టు 7వ తేదిన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే ప్రజా కలల పండుగను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం నాడు హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలంలో తెలంగాణ ప్రజా నాట్యమండలి హనుమకొండ వరంగల్ జిల్లాల నిర్మాణ మహాసభలు దామెర కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెనరసింహ మాట్లాడుతూ కాళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చిన తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆరోగ్యవరమైన ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు ఇవ్వాలని నూతన




కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని వృద్ధ కళాకారులకు నెలకు ఆరువేల రూపాయల వరకు పెన్షన్ ఇవ్వాలని కళాకారులకు నెలకు ఆరువే రూపాయల వరకు పెన్షన్ ఇవ్వాలని, కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో రవీంద్రభారతి మాదిరిగానే తెలంగాణ అన్ని జిల్లాల్లో మినీ రవీంద్ర భారతిలు నిర్మించాలని వరంగల్‌లో పోచమ్మమైదానంలో ఆగిన మినీ కల్చరల్ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

-హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక....

హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా గడ్డం రాజన్న, ఉపాధ్యక్షులుగా రెంటాల శ్యామ్, భూషనం, ప్రధాన కార్యదర్శిగా కొట్టపాక రవి, సహాయకార్యదర్శులుగా పల్లె రామ, కొత్తపల్లి లింగం, కోశాధికారిగా మునిగాల సుగుణాలతో పాటు 15మంది కమిటీతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

-వరంగల్ జిల్లా కమిటీ....

జిల్లా గౌరవ అధ్యక్షులుగా గన్నారపు రమేష్, అధ్యక్షులు రాంపల్లి నరేష్, ఉపాధ్యక్షులు బత్తుల సుప్రియ, ఎండి. మున్ని, ప్రధాన కార్యదర్శిగా దామెర కృష్ణ, సహాయ కార్యదర్శులుగా చిట్యాల సువర్ణ, ఆరెల్లి రవి, కోశాధికారిగా జన్ను హరిబాబులతో పాటు 25మంది కమిటీతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## ఎంజిఎం ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలి

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



ఎంజిఎంలో సూపరిండెంట్ డా.మురళిని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, ఎంజిఎం సమస్యలపై సూపర్‌స్పెషాలిటీ హాస్పిట్, కెఎంసి క్యాంపస్ గుర్చిన పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయో వృద్ధులు, మహిళలు, వైద్య సహాయంకై ధర్మఆసుపత్రి వైద్య సేవల సందర్భంగా వారికి మెరుగైన మర్యాదపూర్వకమైన వైద్య సేవలు అందించుట 2007 తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమావళి అమలుకు వినతిపత్రం అందించారు. ప్రధానంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వివిధ విభాగాలలో ప్రత్యేక వైద్య నిపుణులు సేవలందించుచున్నందున వారి వైద్య సేవలకు కాల నిర్ణయం పట్టికను తెలియజేయు బోర్డులను అమర్చుట, వారి కాల నిర్ణయ పట్టికలను పత్రికలను అందజేయుట ద్వారా ప్రజలు వైద్య సేవలకు వచ్చే వారు వారి వారి వైద్య సేవలు పొందుటకు అవకాశం కలదు కానీ వివిధ విభాగాల పనివేళలు తెలియక దూర ప్రాంతాల నుండి తిరిగిపోతున్నారు. నమోదు రిజిస్ట్రేషన్ కౌంటర్లు మహిళలకు పురుషులకు వేరువేరుగా ఏర్పాటు చేశారు. అందుకు ధన్యావాదాలు తెలియజేశారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



టిజిఎస్ఆర్టీసి వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని పలు సమస్యలపై ఆర్టీసి ఉన్నతాధికారులకు విన్నవించాలన్నారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు సూచనలు 995922604 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

## వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు అద్దె ప్రాతిపాదికన ఆర్టీసి బస్సులు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన ఆర్టీసి బస్సులను ఇవ్వనున్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ దూరానికి పికప్, డ్రా విధానంలో కూడా తక్కువ ఖర్చుతో బస్సులను కిరాయికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. బస్సులు కావలసిన వారు 9959226049, 7382852344 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# మహాలక్ష్మి పథకం ఆర్టీసికి జీవం పోసింది

**-ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

నష్టాలలో ఉన్న ఆర్టీసిని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆర్టీసికి జీవం పోసినట్లు అయిందని ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను అన్నారు. సోమవారం మధ్యాహ్నం వరంగల్ రీజినల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో రీజినల్ మేనేజర్ డి.విజయభాను మాట్లాడుతూ గతంలో ఈ రీజియన్‌లో 2022-2023 మార్చి వరకు 55 కోట్లు నష్టాలు ఉండని, తిరిగి జూన్ 2023 వరకు ఒక్క కోటి 54లక్షల లాభాలలో ఉందని తెలియజేశారు. 2024 మార్చి వరకు 41 కోట్ల 49 లక్షల లాభాల్లో ఉండగా జూన్ 2024 వరకు 35 కోట్ల లాభాల్లో ఉందని అన్నారు. వరంగల్ రీజియన్‌లోని మొత్తం బస్సుల సంఖ్య 928 అని అందులో ఆర్టీసి బస్సులు 602 కాగా, ఆర్టీసి అద్దె బస్సులు 326 అని తెలియజేశారు. మొత్తం 928 బస్సులలో మహాలక్ష్మి పథకానికి వర్తించే బస్సుల సంఖ్య 759 అని తెలియజేశారు. డిసెంబర్ 9- 2023 నుండి ప్రారంభమైన ఈ మహాలక్ష్మి పథకం వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు 9 కోట్ల 46 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించగా వారిలో ఐదు కోట్ల 78 లక్షల మంది మహిళలు 61శాతం ఆర్టీసి బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసి మహాలక్ష్మి స్కీమ్‌ని వినియోగించుకున్నారని అన్నారు. మహాలక్ష్మి ప్రయాణికుల సంఖ్య పెరిగిన దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రూట్లలో



బస్సుల సంఖ్యను, సమయాలను క్రమబద్దీకరించడం జరిగిందని అన్నారు. నూతనంగా సుమారు 20 రూట్లలో బస్సులను ప్రజలు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి మేరకు బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వరంగల్ రీజియన్‌కి వచ్చిన కొత్త బస్సులు లహరి నాన్ ఏసీ 4, లహరి ఏసీ 4, రాజధాని 9, డిలాక్స్ 10, ఎక్స్‌ప్రెస్‌లు 69, పల్లె వెలుగులు 9, మొత్తం 105 బస్సులుగా తెలియజేశారు. మొత్తం 105 బస్సుల్లో 78 బస్సులు మహాలక్ష్మి బస్సులుగా కాగా మిగిలిన 27 నాన్ మహాలక్ష్మి బస్సులు రీజియన్‌లోని వివిధ డిపోల్లో ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఇంకా అదనంగా 42 బస్సులను ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటకు ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. వరంగల్ జిల్లాలో 2024 ఫిబ్రవరి మాసంలో నూతనంగా మొదటిసారి లహరి ఏసీ అండ్ నాన్ ఏసి, ఏసీ స్లీపర్, సీటర్ బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం బెంగళూరు, విశాఖపట్నం రూట్లలో ప్రవేశపెట్టామని తెలియజేశారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుండి వరంగల్ రీజన్‌కు 554 కోట్ల 63 లక్షల ఆదాయం రాగా, మహాలక్ష్మి పథకం ద్వారా 293 కోట్ల 58 లక్షల ఆధాయం రావడం జరిగిందన్నారు. అలాగే వరంగల్ రీజయన్ లోని కొన్ని బస్టాండ్ల పరిధిలో ఉన్న ఆర్టీసి స్థలాన్ని కొంత మంది ప్రైవేటు వ్యక్తులు అక్రమాలు చేస్తున్నారనే సమాచారం ప్రచారంలో ఉందని ప్రభాతవార్త ప్రశ్నించగా సమాధానంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ అటువంటి స్థలాల్లో ప్రజాప్రతినిధుల సహకారంతో తిరిగి ఆర్టీసి ఆస్తులను కాపాడుకుంటున్నామని తెలియజేశారు. అలాగే ఆర్టీసి ఆస్తులను ఎవరైనా కబ్జా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు స్థానిక ప్రజల, ప్రజాప్రతినిధుల సహకారంతో వారిపై చర్యలు తీసుకుంటామని ఆర్టీసి ఆస్తులను కాపాడుకుంటామని తెలియజేశారు. ఈ మహాలక్ష్మి పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు సహకరించాలని వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అలాగే హనుమకొండ బస్టాండు శిథిలావస్థలో ఉందని తెలియజేయగా ఈ విషయమై హెడ్ ఆఫీస్‌కి తెలియజేశామని వారి నుండి ప్రపోజల్స్ రాగానే నూతన బస్టాండ్ పనులు ప్రారంభిస్తామని ప్రస్తుతం వరంగల్ బస్టాండు మొత్తం డిస్మెంటల్ చేశామని అతి త్వరలో అక్కడ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని దానికి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారుల సహకారం తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు, భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మేనేజర్(మెకానికల్) మాధవరావు, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి పాల్గొన్నారు.

## గర్ల్స్ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**కె.వి.పి.ఎస్. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 29, ప్రభాతవార్త :*



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండలోని బాలికల సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ల సమస్యలపై సర్వేలో భాగంగా సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని ఎస్సీ, బీసీ, ఆనంద నిలయం గర్ల్స్ హాస్టల్‌లో సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సర్వే సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకుమేస్ బిల్ పెంచాలని, సోప్ బిల్లులు పెంచాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా విద్యార్థులకు ఇచ్చే బిల్లు ఇవ్వాలని, విద్యార్థులకు ఇచ్చే బిల్లు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్లో రూములు కట్టించాలని, విద్యార్థులకు సరిపడే విధంగా రుచికరమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హాస్టల్లోని పలుసమస్యలు ముఖ్యంగా హాస్టల్లో కిటికీలకు దోమలు జాలీలు కిటికీలు లేనందువలన కొన్ని రూములకు అసలు కిటికీలే లేకుండా ఉండటం వలన దోమలు విపరీతంగా విద్యార్థులను కుదుతున్నాయని పిల్లలు అనారోగ్యాలు బారిన పడే పరిస్థితి ఉంది. స్నానాల గదులకు కిటికీలు లేవు. టాయిలెట్స్ దుర్గంధంగా ఉన్నాయి. హాస్టల్‌లోన బెడ్స్ లేవు. నల్లాల ద్వారా నీటి సౌకర్యం లేదు. సాంబారు, చారు, నీళ్ల లాగా ఉంటుంది. సన్నబియ్యం సరఫరా చేస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోనందువలన కొత్త రకం బియ్యంతో ఉడికి ఉడకకుండా తిని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పిల్లలకు పోటీ పరీక్షలకు మెటీరియల్ అందించాలి. హాస్టల్లో హెల్త్ డాక్టర్ను వెంటనే నియమించాలి. విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్స్ అందించాలి. లేనిచో కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో కొలగాని జ్యోత్స్న, అడప సుజాత, ఏపూరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులను ఖండించండి



**వరంగల్ క్రైమ్, జులై 29, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని నెలకు 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని జులై 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే ప్రభుత్వం ఒక్క రోజు ముందుగానే వరంగల్ మట్టేవాడ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం జరిగింది. ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయం అని సిఐటియు జిల్లా కమిటీ ఖండించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి, ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఆశ వర్కర్లను వారి సమస్యలను పరిష్కరించకుండా ముందస్తు అరెస్టు చేయడం అనేది అన్యాయయం అన్నారు. జిల్లాలో ప్రారంభం నుండి ఇప్పటికి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందరు రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడము ఆన్లైన్ పనిచేయం ద్వారా వర్కర్స్ కు బిపీ షుగర్ థైరాడు తదితర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వము సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు వివరిస్తున్నారు అన్నారు. వీటితోపాటు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిసుతన్నారు. కరోనా మాహమ్మారి కాలంలోఎ కరోనాకు భయపడకుండా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు కూడా ప్రకటించారు. అన్ని పనులు నిర్వహిస్తున్న ఇంతటి సినియార్టీ సేవలందిస్తున్న ఆశా వర్కర్ల ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారికి కనీస వేతనాలు అమలు కావడం లేదు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే ఆశా వర్కర్లను పట్టించుకోకుండా ఇదే విధానాలను అవలంబించింది. ఆశా వర్కర్లకు కనీస పని భద్రత కరువైంది. పట్టించుకునే పరిస్థితి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున దర్నాలు పోరాటాలు చేసిన ఫలితం కానరావడం లేదు అని అన్నారు. ప్రభుత్వం ఆశాల వర్కర్లకు అనేక హామీలు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల వర్కర్లకు అనేక హామీలు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం అన్యాయం అన్నారు. ఇప్పిటికే సర్వీస్లో ఉండి సీనియర్లుగా ఉంటూ సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఆశాలకిస్తున్న పారిదోషకాలకు నెలకు 18 వేల రూపాయలు పెంచి పిక్స్ అఉ వేతనం నిర్ణయించాల న్నారు. అదేవిదంగా అనేక సంవత్సరాల నుండి కనీస వేతనాలు అమలు కాక దుర్భరమైన జీవితాలు గడిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈ ఎస్ఐపిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆశాలకు నష్టం కలిగించే పనులు రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం గతంలో ఇచ్చిన హామీలను ఇన్సూరెన్స్ 50 లక్షలు ఇవ్వాలని మట్టి ఖర్చులు 50 వేల రూపాయలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తక్షణమే ఇచ్చిన హామీలను అమలుపర్చాలని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఇంకా ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఎంజిఎం సెంటర్ ఎం.అనిత, మరియారాణి, పద్మ, కవిత, సంధ్య, నాగమణి, గౌస్య, సోనీ, అనిత, పోచమ్మ మైదానం సెంటర్ మమత గీత జ్యోతి శోభ తదితరులు ఉన్నారు.

# శుద్ధ జలం... అంతా అబద్ధం

**-అడ్డగోలుగా వాటర్ ప్లాంట్ కేంద్రాల ఏర్పాటు**

**-నిబంధనలు గాలికి వదిలేస్తూ.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం**

**-చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

**పరకాల- ప్రభాతవార్త:**

నిబంధనలను తుంగలో తొక్కి యధేచ్చగా మినరల్ వాటర్ ప్లాంట్ల దందా కొనసాగుతుంది. అసలే అక్రమ వ్యాపారమైన మినరల్ వాటర్ దందా మూడు పూలు, ఆరుకాయలుగా మారింది. మినరల్ వాటర్ ప్లాంట్లను నడపాలంటే ఐఎస్ఓ పొంది. నియమ నిబంధనలతో నడపాల్సి ఉంటుంది. అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్లను నడుపుతూ జేబులు నింపుకుంటున్నారు. ఏ వీధిలో చూసినా మినరల్ వాటర్ ప్లాంట్ అని బోర్డులను ఏర్పాటు చేసుకుని నీటిని విక్రయిస్తున్నారు. ప్యూరిఫై వాటర్ పేరిట మినరల్ వాటర్ ప్లాంట్లను కాలనీల్లో గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఏర్పాటు చేసి అక్రమ దందా నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అక్రమంగా నీటి వ్యాపారం చేసుకోవడమే కాకుండా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఏకంగా ధరలను పెంచి జేబులు నింపుకుంటున్నారు. ఎక్కడ పడితే అక్కడ పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లపై సంబంధిత అధికారులు ఏ ఒక్కసారి కూడా దాడులు చేసిన దాఖలాలు కనిపించలేదు. నాణ్యతను శుద్ధి చేసే విధానాన్ని పరీక్షించలేదు. వాటర్ ప్లాంట్ల నిర్వాహకులకు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. పరకాల పట్టణంలో పుట్టగొడుగుల్లా అక్రమంగా మినరల్ వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. భూగర్భ జలాలను తోడేసి మినరల్ వాటర్ ప్లాంట్ల నీటి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

**-ప్రమాణాలు గాలికి....**

పరకాల పట్టణంలో 22 వార్డులుండగా వార్డుకు 2 నుంచి 3 మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ఇలా అన్ని వార్డుల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్ల ప్రజల చేబులకు చిల్లులు పడుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లేలా చేస్తున్నాయి.

**-పరిశుభ్రతకు ప్రాధాన్యమేది...?**

నిత్యం ఇళ్లు, కార్యాలయాల్లో వాటే వాటర్ క్యాన్లను తరుచూ విధిగా మార్చాలి. కానీ మూడు నాలుగేళ్ల వరకు మార్చరు. క్యాన్లపై సంస్థ లేబుల్ ఉండాలి. అవీ ఉండవు. ప్యాకింగ్ యూనిట్ స్టైరైల్గా, ఆపరేషన్ థియేట్లా ఉండాలి. కానీ అపరిశుభ్రత వాతావరణం నెలకొంటుంది. అయినా ఇటు ప్లాంట్ యజమానులు, అటు ప్రజలు పట్టించుకోవడం లేదు.

**-తక్కువ ఖర్చుతో...**

ఐఎస్ఐ ప్రమాణాలు పాటించి ప్లాంట్ ఏర్పాటు చేస్తే కనీసం రూ.20లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. కానీ ఆ ప్రమాణాలు పాటించకుండా రూ.4-5 లక్షలతోనే ఎడాపెడా ప్లాంట్లు పెట్టేస్తున్నారు. ఇలా ఏగా 20 శాతం చొప్పున ఈ వాటర్ ప్లాంట్లు కొత్తగా ఏర్పాటవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# రజకుల సమస్యలు పరిష్కరించాలి

**-రజక సంఘం పట్టణ అధ్యక్షుడు మామిళ్లపల్లి సారంగపాణి**

**పరకాల,జులై 29, ప్రభాతవార్త**



సమాజంలో వృత్తితో పాటు సేవా భావంతో చేసే రజకుల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించాలని పరకాల పట్టణ రజక సంఘం అద్యక్షుడు మామిళ్లపల్లి సారంగపాణి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రజకులు సరైన కేటాయింపులు లేకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్కు కేటాయించిన బడ్జెట్లో ప్రభుత్వం రజకుల సమస్యలను విస్మరించిందన్నారు. ఈ క్రమంలో గతంలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లక్షలాది మంది రజకుల ఆశలు అడియాసలైనాయని వాపోయారు. రజకుల సంక్షేమం కోసం ప్రభుత్వం లాండ్రీ దుకాణాలు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ను సరఫరా చేసిందని గత కొద్ది నెలల నుంచి విద్యుత్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వాటిని తక్షణమే ట్రాన్స్ కోకు చెల్లించాలని కోరారు. కాగా రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్లకు అధ్యక్షులు నియమించిన ప్రభుత్వం రజక ఫెడరేషన్ (వాషర్ ఫెడరేషన్)కు ఇంత వరకు అధ్యక్షులను నియమింకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రజకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన విధంగా నిధులు కేటాయించి రజక ఫెడరేషన్కు అధనక్షుడి నియమకానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.



## వరంగల్ వార్త

# చెరువు వద్ద హెచ్చరిక బోర్డు ఏదీ..?

**పట్టించుకోని బల్దియా అధికారులు, సిబ్బంది**


**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన వర్షాలకు వరంగల్ చిన్న వడ్డేపల్లి చెరువు నిండుకుండలా ఉంది. భారీ వర్షాలు పడినపుడు లేదా పడుతున్నపుడు చెరువులో దిగడం చేపల వేట నిషేధమని నగర పాలక సంస్థ యంత్రాంగం హెచ్చరిక బోర్డు ఏర్పాటు లేదు. నామమాత్రంగా హెచ్చరిక బ్యానర్ కట్టడం వల్ల అది కాస్తా గాలికి కొట్టుకుని పోవడమో, లేదా గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారో అని స్థానికులు చెబుతున్నారు. హెచ్చరికకు విరుద్దంగా కొంతమంది పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా నిత్యం చేపలు పడుతూ చెరువు ఒడ్డునే ప్రమాదకరంగా సంచరిస్తున్నారు. నగర పాలక సంస్థ తాత్కలిక పనులకు స్వస్తి చెప్పి వర్షాకాలంలో వరద ఎక్కువగా వచ్చినపుడు అక్కడ శాశ్వత బోర్డును కానీ ప్రత్యేకంగా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేస్తే బాగుటుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల పర్యవేక్షణతో పాటు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటేనే ఎటువంటి నష్టం జరగకుండా ఉంటుందని ప్రజలు అంటున్నారు.

# బ్యానర్ కట్టిన వారి కోసం అన్వేషణకు ఆదేశం

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త**




వరంగల్ ఎంజిఎం ఆస్పత్రి సూపరిటెండెంట్ వి.చంద్రశేఖర్ ఇటీవల బదిలీ అయిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నెల 26న రాత్రి ఎంజిఎం సూపరిటెండెంట్ను కించపరుస్తూ గేటుకు బ్యానర్ కట్టి ప్రదర్శించడాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బదిలీ అయిన అధికారిని అవమాన పరుస్తూ బ్యానర్లు కట్టించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఐఎంఐ అధ్యక్షులు డాక్టర్ అన్వర్ ఆదేశించినట్టు సమాచారం.

# తన తండ్రిని వేదిస్తున్నారని సెల్ టవర్ ఎక్కి నిరసన

**వరంగల్ క్రైమ్, జులై 29, ప్రభాతవార్త :**



వరంగల్ మిల్స్ కాలనీకి చెందిన పోలీసులు తన తండ్రిని వేధిస్తున్నారని కుమారుడు సెల్ టవర్ ఎక్కి వినూత్నంగా నిరసన చేపట్టారు. సోమవారం వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు తన తండ్రి వెంకటేశ్వర్లును వేధిస్తున్నారంటూ ఎస్ఆర్ నగర్కు చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు మురళీ ఏనుమాముల సబ్ స్టేషన్ వద్ద ఉన్న టవర్ ఎక్కి ఆందోళన చేపట్టారు. చాలా సేపటి తర్వాత గమనించిన పోలీసులు యువకుడిని బ్రతిమలాడి న్యాయం చేరస్తామని నచ్చజెప్పి సెల్టవర్ దింపేశారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :**



తెలంగాణరాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 7.3శాతం నిధులు కేటాయించారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్‌ప్రతులను దగ్ధం చేశారు. ఈ క్రమంలో విద్యార్థిసంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నాచేస్తు ప్రయాణీకులను అడ్డుకున్నారని ఎస్ఐ శ్వేత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగె సందీప్, ధర్మ భిక్షంలపై కక్షపూరితంగా కేసులు పెట్టారని వెంటనే ఉన్నతాధికారులు కేసులు ఎత్తివేయాలని డిమాండ్‌చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఎస్ఎఫ్ఐ నాయకులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మురళీకృష్ణ, సాగర్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతుంటే పోలీసులు కేసులు నమోదు చేసి భయభ్రాంతులు గురిచేస్తున్నారన్నారు. తమ నిరసనల వల్ల ఎవరికి ఇబ్బంది కలగలేదని, జనగామ ఎస్‌హెచ్ఓకు ముందస్తు సమాచారంను రెండుసార్లు అందించారని తెలిపిన కూడా కేసునమోదు చేశారన్నారు. విద్యార్థుల కోసం న్యాయమైన డిమాండ్‌కోసం నిరసన తెలుపుతుంటే పోలీసులు కేసులు నమోదు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కేసులను ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో ఐక్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ ఏర్పాటుచేసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, ఉదయ్, ప్రశాంత్, ముఖేష్, డి.సాగర్, చరణ్‌తేజ్, అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులుగా మహేందర్

**జనగామ టౌన్, జూలై 29 ప్రభాతవార్త :**



ఎస్సీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులుగా గనిపాక మహేందర్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్ నాగరగిరి ప్రీతమ్ నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా గనిపాక మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ జనగామ జిల్లా అధ్యక్ష పదవిబాధ్యతలు అప్పగించినందుకుగాను రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్ నాగరగిరి ప్రీతమ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జనగామ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా జనగామ జిల్లా సీనియర్ నాయకులు, దళితసంఘాల నాయకులకు, యూత్‌నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు తన నియామకానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించినందున పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో అన్నిగ్రామాలకు తీసుకవెళ్లూతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషిచేస్తానని గనిపాక మహేందర్ తెలియచేశారు.

## యువతకు ఎల్ఈడీ లైట్లు అందించిన ఎస్ఐ రాజు

**లింగాలఘణపురం, జూలై 29 ప్రభాతవార్త :**



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని లింగాలఘణపురం ఎస్ఐ చింత రాజు అన్నారు. సోమవారం లింగాలఘణపురం మండలకేంద్రంలోని యువకులు సాయంత్రం వేళలో షటిల్ ఆడుకుంటున్న సందర్భంగా వారికి లైట్స్ కావాలని కోరగా ఎస్ఐ రాజు రూ.3వేల విలువగల ఎల్ఈడీ లైట్లను వారికి అందచేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో నేటి యువకులు అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా అవుతున్నారని, వాటికి అలవాటు కాకుండా ఉండాలని, క్రీడలతో మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ధృఢత్వంకలుగుతుందన్నారు. కానిస్టేబుల్ రాజేష్, యువకులు మల్లేశం, నరేష్, మహేందర్, మహేష్, ప్రవీన్, జగన్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మారజోడు పరామర్శ

**రఘునాథపల్లి, జూలై 29 ప్రభాతవార్త :**



మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన ముస్కు వజ్రమ్మ, గుడిపాటి రాజకుమార్ తండ్రి గుడిపాటి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మారజోడు రాంబాబు ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా రాజ్‌కుమార్ తల్లి మరణించంపట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది

**పాలకుర్తి, జూలై 29 ప్రభాతవార్త :**



సేవా కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిదని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో క్లబ్ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి 24వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షునిగా మాచర్లపుల్లయ్య, కార్యదర్శిగా చిదురాల మహేందర్, కోశాధికారిగా పబ్బ సంతోష్ తదితరులతో ఏకగ్రీవంగా ఏర్పడిన కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుందూరు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులను ఆదుకునే సంస్థ లయన్స్‌సంస్థ అని, అలాగే లయన్స్ సంస్థలు సభ్యులుగా చేరి సేవాకార్యక్రమంలో పాల్గొనడం వలన వచ్చే సంతృప్తి వెలకట్టలేనిదన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, డాక్టర్ లవకుమార్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి హబీబ్, రీజియన్ చైర్మన్ కల్వల భాస్కర్‌రెడ్డి, జోన్‌చైర్మన్ బజ్జూరి వేణుగోపాల్, ఎర్రబెల్లి రాఘవరావు, మంద బుచ్చిరెడ్డి, పల్లెపాటి జైపాల్‌రావు, రాపాక విజయ్, జోడు యాకన్న, వర్రె వెంకన్న, శీల చంద్రశేఖర్, పోగు శ్రీనివాస్, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, చారగొండ్ల ప్రసాద్, నాగమళ్ల సోమేశ్వర్, పన్నీరు సారంగపాణి, గజ్జి సంతోష్‌కుమార్, రాపాక రమేష్, వీరమనేని వెంకటేశ్వరరావు, అబ్బాస్ అలీ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కళావేదిక జిల్లా జాయింట్ సెక్రటరీగా పెద్దగోని రాజు

**రఘునాథపల్లి, జూలై 29 ప్రభాతవార్త :**



తెలంగాణ కళావేదిక జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శిగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికిచెందిన కళాకారుడు పెద్దగోని రాజును నియమిస్తున్నట్లు తెలంగాణ కళావేదిక నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు నకిరికంటి కిరణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన పెద్దగోని రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంఉంచి పదవి కట్టబెట్టిన తెలంగాణ కళ్ళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, జనగామ జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల ఎల్లన్నకు కృతజ్ఞతలు తెలియచేశారు.



# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## పధోన్నతిపై బదిలీపై వెళ్తున్న పోలీసులకు ఘనసన్మానం

**పాలకుర్తి, జూలై 29 ప్రభాతవార్త :**



పధోన్నతిపై బదిలీపై వెళ్లతున్న పోలీసులకు పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గత కొన్నిసంవత్సరాలుగా విధి నిర్వహణలో భాగంగా ఎన్నో విశిష్టసేవలు అందించి ప్రజలకు ఆపద వచ్చిందంటే తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి ఉన్నతాధికారులు, ప్రజల మన్ననలు పొంది ఎన్నో ప్రశంసాపత్రాలు, అవార్డులు పొంది పధోన్నతిపై వెళ్లతున్న హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీనివాస్, యాకాంబరం, కానిస్టేబుళ్లు డి.శ్రీనివాస్, భాస్కర్, రాజేందర్, శివకుమార్, శ్రావణ్‌నాయక్, సోమేశ్వర్‌లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐలు సాయిప్రసన్నకుమార్, లింగారెడ్డిలు శాలువాలు, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది నరేష్, ప్రశాంతి, యాకన్న, రాజ్‌కుమార్, కుమారస్వామి తదితర కానిస్టేబళ్లు పాల్గొన్నారు.

## నేటి ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

**బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 30న తలపెట్టిన ఛలో హైదరాబాద్‌కు ఉద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలని జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, మండల నేతలు ప్రభాకర్, బాబుగౌడ్, లలిత, రాజు, నాగయ్య, శ్రీనివాస్, అన్వర్, చంద్రశేఖర్, సురేష్ కోరారు. ఈమేరకు సోమవారం వారు బచ్చన్నపేటలో మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈవో51ని రద్దుచేయాలని, గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్‌చేయాలని, కనీస వేతనాలు అమలుచేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పీఆర్‌సీ పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకరావాలని, ప్రభుత్వమే సిబ్బందికి వేతనాలను ప్రత్యేక బడ్జెట్ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల సాధనకోసం ఇందిరపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు మండలం నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు తరలిరావాలని కోరారు.

## దుర్గామాత ఆలయంలో చోరీ

**బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని వీఎస్ఆర్‌నగర్ (కట్కూరు) గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు అమ్మవారి నగలు, నగదు దొంగిలించినట్లు ఆలయ పూజారి మధు తెలిపారు. రోజువారి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం దుర్గామాత గుడికి వెళ్లి చూడగా గుడి తలుపు తాళాలు పగులకొట్టిన విషయం గమనించి గ్రామస్తులకు, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్‌కు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి ఆలయ పూజారి చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# ప్రభుత్వ భూమిపై రహస్య ఒప్పంద పత్రాన్ని బహిర్గతం చేయాలి

నర్సంపేట, జులై 29,ప్రభాతవార్త

పెండ్యాల యాదగిరి, మండల శ్రీనివాస్, ఓం ప్రకాష్ 121 ప్రభుత్వ భూమిపై రహస్య ఒప్పంద పత్రాన్ని ప్రజలు ముందు పెట్టాలని,డేగల శ్రీనివాసు బడుగు నేత దళిత నేతలపై విష ప్రయోగ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత ప్రజా సంఘాల జేఏసీ అన్నారు.ప్రపంచ మేధావి, రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి మెమోరాండం స్థానిన నర్సంపేట టౌన్ అంబేద్కర్ సెంటర్లో సోమవారం దళిత ప్రజా సంఘాల జేఏసీ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిపిఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు, దళిత ప్రజా సంఘాల జేఏసి కన్వీనర్ దళితరత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ గుంటి వీరప్రకాష్ మంద ప్రకాష్ మాట్లాడుతూ బాడుగ నేత డేగల శ్రీనివాస్ దళిత నేతలపై విష ప్రయోగ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.యాదగిరి శ్రీనివాస్ ఓంప్రకాష్ 121 ప్రభుత్వ భూమిపై రహస్య ఒప్పంద పత్రాన్ని ప్రజల ముందు



పెట్టాలన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకోకపోతే 15రోజులలో స్వాధీనం చేసుకోకపోతే దళిత ప్రజా సంఘాల జేసీ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిపిఆర్పిఎస్ అణగారిన ప్రజలతో గుడిసెలు వేస్తమన్నారు..2010 నుండి 2024 వరకు సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని రక్షిస్తున్న దళితులపై అక్రమ నోటిసులు,కేసులను పెట్టి మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్న యాదగిరి శ్రీనివాసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.129సర్వే నెంబర్ పాతది 121 సర్వే నెంబర్ కొత్తది సర్వే అధికారులైన ఏడి నిర్థారించాలన్నారు.దానికి భిన్నంగా అక్రమ దారులు 121ని 129గా సృష్టించి దానిపై మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ తీసకున్నా డన్నారు.ప్రభుత్వ భూమిపై కన్ను వేసిన యాదగిరి మున్సిపల్ కమిషనర్ను తహసీల్దార్ను ఆర్డిఓను మరియు జిల్లా కలెక్టర్‌ని నర్సంపేట పట్టణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న యాదగిరి శ్రీనివాసుపై ప్రభుత్వ భూఅక్రమ కేసు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు.121 ప్రభుత్వ భూమి చరిత్ర 2010 నుండి ప్రారంభమై 2024 వరకు కొనసాగుతుందన్నారు.ఇది అనేక సమస్యలను ఆటుపోట్లను ఇబ్బందులను ఎదుర్కొంటున్న దళిత నేతలపై బాడుగ నేత డేగల శ్రీనివాస్ భూమి చరిత్ర తెలియకుండా దళిత నేతలపై అవాకులు చివాకులు పేలుతున్న తీరును ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు, దళిత రత్న కేదారి ఆగారపు స్వామి, బాణాల శ్రీను, మాదాసి రవి, కోడి భాస్కర్, చింతం సిద్దు, గునిగంటి ఈశ్వర్, గద్ద అఖిల్, ఇస్రం కుమార్, గద్ద సారంగం, వేల్పుల సురేష్, మల్లయ్య, మిట్ట గడుపుల మల్లయ్య, దామెర సుధాకర్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు వడ్లూరి సత్యం

**-కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలి**

**-తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య**

నల్లబెల్లి, జులై 29, ప్రభాతవార్త



నల్లబెలి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డికి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా టిడివివి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో సెప్టెంబర్ 13 2013 సంవత్సరంలో సాగరహారంలో నిర్వహించిన ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోలీసుల లాఠీ దెబ్బలకు, బూటుకాల్ల దెబ్బలకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమనేత వడ్లూరి సత్యం కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని 25లక్షల ఎక్స్‌గ్రేషియా, డబుల్‌బెడ్‌రూంమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, 250 చ.గజాల ఇంటి స్థలం కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని వడ్లూరి సత్యం కూతురు ఉన్నత విద్యలు అభ్యాసించుటకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఉద్యమకారులకు ప్రతి నెల పెన్షన్ సౌకర్యం కల్పించి సత్యం భార్యకు అందించాలని ఆత్మహత్యకు పాల్పడిన వడ్లూరి సత్యం కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని హృదయపూర్వకంగా వేడుకుంటున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బొమ్మకంటి అనిల్, సురేష్, సతయం, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులపై చిన్నచూపు

నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులను చిన్నచూపు చూడటం జరుగుతుందని నర్సంపేట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షుడు చిలువేరు శంకర్ అన్నారు.ఐఎస్ స్మితా సబర్వాల్ అధికారి వికలాంగులను కించ పరిచే విధంగా మాట్లాడుతూ ఒక ప్రభుత్వ అధికారి వికలాంగుల మనోభావాలె దెబ్బతినేలా చేశారన్నారు.వికలాంగులకు రిజర్వేషన్ అవసరమా, మహ్రాదయలు దెబ్బతిని విధంగా మాట్లాడం కార్ఱెక్ట్ కాదన్నారు.అధికారంలోకి ఉన్న ప్రతి ఒక్కరూ నోటికి వచ్చినట్లు మాట్లడం బాగా అలవాటు అయిందన్నారు.ఇంతకు ముందు రాజ్యాన్ని పరిపాలించే న్యాయకుడు మారుగుజ్జులని మాట్లాడినన్నారు.మా దివ్యంగులలో ఎందరో మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు ప్రతి రంగంలో వికలాంగులు ఉన్నారన్నారు.మాకు శక్తి సామార్థ్యాలు కలిగినవారన్నారు.మాలో ధైర్యం కలిగివారం,మేము అన్ని రంగాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు.వెంటనే స్మిత సభర్వాల్ ఆఫీసర్ క్షమాపణ చెప్పాలన్నారు.ఎవ్వరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో 30లక్షల జనాభా మాది వికలాంగుల ఓట్లతో రాజ్యంగ నిపుణులు మాట్లాడారు.మానసిక,పుట్టకతో అంగవైకల్యం కలవారన్నారు.ముగా, చెవిటి, కండ్లులేని వారు,కృష్టు వారు 20రకాల వికలాంగులు ఉన్నారన్నారు.వెంటనే సరియైన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.ప్రతి నెల పించన్లు 1వ తేదీన విడుదల చేయాలన్నారు.అన్ని పథకాలు మొదలు వికలాంగులకు అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

## సాహితీవేత్త నారాయణ రెడ్డి జయంతి వేడుకలు

చెన్నారావుపేట, జులై 29,ప్రభాతవార్త

చెన్నారావుపేట కస్తూరిభా బాలికల విద్యాలయం నందు సాహితీవేత్త జ్ఞానపీఠ అవార్డు గ్రహీత దివంగత సింగిరెడ్డి నారాయణ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.నారాయణ రెడ్డి 93వ జయంతి అలాగే బోనాలు వేడుకలను పురస్కరించుకోని పాఠశాలలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.ఇందులో భాగంగా సి.నారాయణ రెడ్డి గురించి చిన్న సందేశాన్ని ఇచ్చారు.10వ తరగతి నుండి సుష్మ సి.నారాయణ రెడ్డిపై ఉపన్యాసం, శ్రావ్య సౌమ్య కవితలు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు తేజస్విని, దేవిక, కమల మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని వల్లభ్‌నగర్ ప్రాంతంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది.ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోద సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు సభ్యులు కృష్ణవేని మాట్లాడుతూ గురువు గుణాతీతుడు అలాగే రూపవర్జితుడు,గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు.ఇంకా గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు(శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము.పూర్వము గురువు గుండ్రాయి లాంటి వాడు సామెతగా అనెడి వారు.ఆది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు.దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలన్నారు.ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడుని మాత్రమే జగదుర్గువుగా భావించి గురు పూజ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రజిత, రేఖ, స్వరూప, లలిత, సుమా, హేమలత, శ్రీలత, సంయుక్త, జయసుధ, సుజాత, ధన్వకారవి, వీరలక్ష్మి, సంతోష, హేమశ్రీ, కాలయుక్తి, కృష్ణ,వీరస్వామి, శ్రీసాయి, వంశీ, చిన్మయి దొర, వరుణ్, ఆర్యవర్ధన్, హర్షవర్ధన్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 17 సంవత్సరాల తర్వాత నిర్వహించుకోవడమైనదని జెడ్పిఎస్ఎస్ లక్నేపల్లి ఎస్సెస్సీ 2006-07 బ్యాచ్ కోమ్మాల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవికుమార్, కృష్ణమాచార్యులు, దేవేందర్, సాంబమూర్తి, ఆశ్లేష రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు మరియు పూర్వ విద్యార్థులు ఉమామహేశ్వర్, సురేష్, రాజు, సతీష్, శివ భిక్షపతి, శ్రీవాణి, స్రవంతి, మమత, రజిత మరియు పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొని పాత జ్ఞపకాలను గుర్తు చేసుకున్నారు.

## పాపయ్యపేటలో వన మహోత్సవ కార్యక్రమం

చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్య పేట గ్రామంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారి సిఐ నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్స కార్యక్రమంలో భాగంగా తాటి, ఈత మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గౌడ సంఘం అధ్యక్షుడు కత్తిస్వామి, మేడి సుధాకర్, మాజీ అద్యక్షులు బండి రమేష్, బుర్ర సుదర్శన్‌గౌడ్, మదురి బుచ్చిరాములుగౌడ్, రామగోని రవిగౌడ్, పల్లె సతీష్‌బాబు, మేడి సంతోష్‌గౌడ్, పూజరి యాదగిరిగౌడ్, మేడి సాయిలుగౌడ్, గోపగాని నర్సయ్యగౌడ్, బుడిగె సుదర్శన్‌గౌడ్, కోటగిరి నారాయణగౌడ్, ఎక్సైజ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, రామ్మూర్తి, సుధీర్, నాగరాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులు బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, జులై 29, ప్రభాతవార్త



అర్హులైన వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నర్సంపేట ఆర్టీసి ఆద్వర్యంలో వికలాంగుల కన్సీజన్ బస్‌పాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదరన్ సర్టిఫికెట్ ఉన్న వికలాంగులు బస్‌పాస్‌ను పొందాలన్నారు. బస్‌పాస్ కోసం సదరన్‌కాపీతో పాటు ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోటులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాణి, బస్‌పాస్‌ల ఇంచార్జి సముద్రాల రవీందర్, పర్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి నంది పురస్కారం అందుకున్న త్రిపుర శ్రీ శివానంద

భూపాలపల్లి, జూలై29, ప్రభాతవార్త

భరతనాట్యం విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన త్రిపుర శ్రీ శివానందకు, గౌతమి నందిపురస్కారం 2024కు ఎంపిక కాగా ఆదివారం హైదరాబాద్‌లో అందుకున్నారు. విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి శ్రీ గోమేశ్వర గో సంరక్షణ సమితి సంయుక్త అద్వర్యంలో హైదరాబాద్ త్యాగరాయ గాన సభ ఉత్తమ భరత నాట్యం విభాగంలో భూపాలపల్లి పట్టణంకు చెందిన త్రిపుర శ్రీ శివానందకు పురస్కార రాజపత్రం గౌతమి నంది అవార్డును గెలుచుకున్నది. ఈ ఆవార్డుకు ఎంపికైన త్రిపుర శ్రీ శివానంద



హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించగా దైవాజ్ఞశర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో కూచిపూడి కళాకారిణి ఉజ్వల, బుల్లితెర నటుడు సూర్యబాయ్, బుల్లితెర నటి హంస తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భూపాలపల్లి సింగరేణిలోని స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న పోతుగంటి స్వేత, తండ్రి వల్లూరు శివానందల కూతురు త్రిపుర శ్రీ శివానంద పట్టణంలోని బిట్స్ పాఠశాలలో 4వ తరగతి చదువుతుండగా భరతనాట్యంలో తన ప్రావిణ్యంను చాటుతున్నారు. భూపాలపల్లి ప్రాంతంకు చెందిన త్రిపుర శ్రీ శివానంద ఉత్తమ భరత నాట్యం అవార్డు ఎంపిక కావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన టిఎస్‌జేయు

భూపాలపల్లి రూరల్, జూలై 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాళేశ్వరం పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కవరేజికి వచ్చిన ఓ జర్నలిస్ట్‌పై చేసిన వాఖ్యలను, దురుసుగా ప్రవర్తించిన తీరును తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించారు. సోమవారం భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఎస్‌జేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి జల్ది రమేష్, రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ..కాళేశ్వరం సందర్శనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గత శుక్రవారం పర్యటించిన నేపథ్యంలో కవరేజ్‌కి వచ్చిన జర్నలిస్ట్‌పై దురుసుగా ప్రవర్తించడం భాదకరం అన్నారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి ప్రజల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్ట్‌లు పాటుపడుతుంటే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హోదా మరిచి జర్నలిస్టులను చులకనగా చూడటాన్ని జర్నలిస్ట్ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సదరు జర్నలిస్ట్ పై జగదీష్ రెడ్డి చేసిన వాఖ్యాలను భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్ట్‌ల ఆగ్రహానికి గురికాక తపపదని హెచ్చరించారు. అదేవిధంగా అసెంబ్లీలో జర్నలిస్ట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన జర్నలిస్టుల పక్షాన నిలిచిన కొత్తగూడెం టీఎస్‌జేయు కూనంనేని సాంభశివరావుకు టీఎస్‌జేయు పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. టీఎస్‌జేయు నాయకులు మారపెల్లి చంద్రమౌళి, కనుకుల దేవేందర్, శేఖర్ నానీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

గార్ల, జులై29 ప్రభాతవార్త:

మేజర్‌గ్రామపంచాయితీ గార్ల మండల కేంద్రంలో దోమల నివారణకు ప్రత్యేక అధికారలు ఆదేశాల మేరకు గ్రామపంచాయితీ ఆద్వర్యంలో సోమవారం ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు వ్యాప్తిచెంది సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశాలున్నందున దోమల నివారణకు ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయితీ సిబ్బందికి సహకరించాలని కార్యదర్శి కిషన్ కోరారు. చెతాచెదారంను రోడ్లపై పడవేయకుండా పంచాయితీ చెత్తాబండిలో వేసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. రాత్రిపూట దోమతెరలను వాడి దోమల కుట్టకుండా వాటి భారినుండి కాపాడుకోవాలని సూచించారు.




## మండల కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నాయకుల అసమ్మతిసెగ

గార్ల, జులై29 ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్‌పార్టీలో పొగలేనిదే మంట రాదనే చందంగా కొన్నిరోజులుగా వర్గపోరు నడుస్తు అసమ్మతి వాదుల కోపం రగులుతూ ఎట్టకేలకు అసమ్మతి సెగలు బయట పడ్డాయని ఈసమావేశం స్పష్టంగా కనపడుతు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుంది. మండల పరిధిలోని కాంగ్రెస్‌పార్టీ సీనియర్, జూనియర్ నాయకులు ఏకమై మండల పరిధి పుల్లూరులో ఒకచోట సమావేశమైనట్లుగా, ఈసందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక ఇల్లందు నియోజకవర్గంలోని మండలంలో ఒక్కరే ఆదిపత్యం చెలాయిస్తున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు మండలంలోని సీనియర్, జూనియర్ అనితేడా లేకుండా ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త జెండామోస్తు సైనికుడిలా కృషి చేసి గెలుపుకు కారకులైనారని ఒక్కరిసొత్తుకాదని సమావేశంలో నాయకుల వాధన నడిచినట్లు తెలుస్తుంది. ఎంతో కాలంగా కాంగ్రెస్‌పార్టినే నమ్ముకొని అధికారంలో లేకున్నా పార్టిలు మారకుండా పార్టి అడుగుజాడల్లో నడుస్తు కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటు ఎన్నో అడ్డంకులను ఆటుపోటులను తట్టుకుంటు పార్టి బలోపేతానికి కృషి చేశామని, పార్టిలో ఒంటెద్దు పోకడలతో పార్టి ప్రజల్లో బలహీనపడి రానున్న స్థానిక ఎన్నికలలో అపజయాలపాలు కావచ్చని దీంతో పార్టి మరింత అప్రతిష్టపాలవుతుందని సమావేశంలో చర్చలు జరిగినట్లు, ఈవిషయమై స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, రాష్ట్రనాయకుల దృషికి తీసుకపోవాలని సమావేశంలో తీర్మాణం చేసుకున్నట్లు తెలుస్తుంది.

## వాహనదారులకు ఏండ్లు గడిచిన తప్పని తిప్పలు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి :



మండల కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ సమీపంలో వర్షాలు పడగానే రైతుల పొలం లాగానే కనిపిస్తుంది. కానీ రోడ్డుత హుజూరాబాద్ – కాజీపేట నుంచి హనుమకొండ వచ్చే రాకపోకలకు అంతరాయం కలుగుందని అలాగే దామెర చింతలపల్లి సోమదేవరపల్లి హనుమకొండకు హుజురాబాద్‌కు ఎల్కతుర్తికి నిత్యం వెళ్ళే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వాహనదారులు తెలియజేస్తున్నారు. చింతలపల్లి నుంచి ఎల్కతుర్తి వరకు మంచి రోడ్డు సౌకర్యం ఉన్న కనీసం 150 మీటర్లు ఉన్నప్పటికి ఏండ్లు గడుస్తున్నా ఆర్ అండ్ బీ అధికారులు రాజకీయ నాయకుల నిర్లక్ష్య వైఖరి చేస్తున్న విధానంపై ప్రజలు వాహనదారులు తీవ్రంగా మండిపడుతున్నట్లు వారు తెలియజేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిని సారించి రోడ్డు వేయించాలని ప్రజలు మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఆగస్టు 9 సెలవు దినంగా ప్రకటించాలి

భూపాలపల్లి, జూలై29, ప్రభాతవార్త



ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి మండలం నందిగామ గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి 1994 నుంచి 2014 వరకు రెండు దశాబ్దాల కాలంలో ఆదివాసులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాలకు సూచించినప్పటికి అభివృద్ధి జరగటం లేదన్నారు. కనీసం ఆదివాసి దినోత్సవం సందర్భంగా సెలవు దినంగా ప్రకటించలేదన్నారు. ఈ ప్రభుత్వంకు ఆదివాసుల పట్ల వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఏమైనా ఉంటే ఆగస్టు 9న అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తైనేని శంకర్, తైనేని రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, సంఘం జిల్లా కమిటి సభ్యులు తైనేని శ్రీరాం, నాయకులు బొడ్డు సదానందం, లక్ష్మయ్య, కాల్వపల్లి మల్లయ్య, కతైనేని నాగేష్, గుండ్ల నారాయణ, చిలుకల రాజయ్య, గంజి గట్టయ్య, తైనేని సుధాకర్ పాల్గొన్నారు.

## సీఎండీ బలరాం జన్మదిన వేడుకలు


భూపాలపల్లి, జూలై29, ప్రభాతవార్త



సింగరేణి సీఎండీ ఎన్ బలరాం జన్మదినంను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ అద్యక్షతన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గని మేనేజర్ మాట్లాడుతూ విద్యావంతులైన యువ కార్మికులంతా బలరాం సార్‌ను స్పూర్తిగా తీసుకుని పట్టుదలతో ఇంటర్నల్ పోటీ పరీక్షలో ఉన్నత శిఖరాలను ఆధిరోహించలని కోరారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి చంద్రశేఖర్‌రావు, వెంటిలేషన్ ఆఫీసర్ రమేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య, ఎస్టీ సంఘం ఏరియా కార్యదర్శి అజ్మీర శంకర్‌నాయక్, ఐఎన్‌టియుసి నాయకులు అడిగొప్పుల సమ్మయ్య పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న ముగ్గురి అరెస్ట్

భూపాలపల్లి, జూలై29, ప్రభాతవార్త



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద గంజాయి అమ్ముతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. బస్టాండ్ సమీపంలోని కూరగాయల సంతలో గంజాయి అమ్ముతున్నారనే సమాచారంతో ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేపట్టగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనబడగా వారిని సోదా చేశారన్నారు. వారి నుండి 3 కిలోల 335 గ్రాముల గంజాయిని పట్టుకోగా దాని విలువ 83375 ఉంటుందని తెలిపారు. గంజాయి అమ్ముతున్న భూపాలపల్లి మండలం కాసీంపల్లి గ్రామానికి చెందిన దేవర కిషోర్, మోకిడి అజయ్, హుజురాబాద్ మండలం రంగాపూర్‌కు చెందిన రెడ్డబోయిన అరవింద్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు సుధాకర్, ప్రసాద్, ఏఎస్ఐ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువే మనిషిని ఉన్నతస్థాయిలో నిలబెడుతుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్
నెహ్రూసెంటర్,జూలై29,(ప్రభాతవార్త)



చదువే మనిషిని ఉన్నతస్థాయిలో నిలబెడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఇటీవల విడుదలైన తెలంగాణ పాలిసెట్ ఫలితాల్లో స్టేట్ 5వ ర్యాంకు సాధించిన విద్యార్థి ముత్యాల పార్థసారథిని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో చదువు మానవ మనుగడకు ప్రతీక అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రతి నిమిషం విలువైందని విద్యార్థులకు సూచించారు. కాగా స్టేట్ 5వ ర్యాంకు సాధించిన పార్థసారథి తల్లిదండ్రులు గీతావాణి, ప్రవీణ్‌లు స్థానిక యుపిఎస్ గుండ్రాతిమడుగు పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## విద్యాశాఖ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

మరిపెడ,జూలై29,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతు టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 3న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్, ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు జిల్లాకు వచ్చిన నాటి నుండి కార్యాలయం మొత్తం అక్రమాల పుట్టగా మారిందన్నారు. అక్రమ డిప్యూటేషన్లతో పాఠశాలల్లో ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయులు డిఈవో కార్యాలయంలో చేరి వారి ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌లుగా బోధిస్తున్న వారిని వ్యక్తిగత స్వార్థం కోసం తమ కార్యాలయంలో ఉంచుకొని విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఈవోగా పనిచేస్తున్న పూల్‌చంద్ కాలంలో మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు వెళ్లని కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై రాజకీయ వర్గాలతో బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. డిఈవో కార్యాలయం ఎదుట ధర్నా విజయవంతం అయిన తర్వాత మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట దర్నా చేయడం కోసం సంఘం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా డిఈవో, ఎంఈవోలు తమ పనితీరు మార్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, శ్యామ్, మంగు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక ప్రవేశాలు

మరిపెడ,జూలై29,(ప్రభాతవార్త)



తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల మరిపెడలో డిగ్రీ ప్రథమ సంవత్సరం నందు బిఎస్సి(బి.జెడ్సి), బిఎస్సి(ఎంపిసిఎస్), బికాం(కంప్యూటర్) కోర్సులలో మిగిలిన ఖాళీల భర్తీకి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జలగం సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్మిషన్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు మూడు జిరాక్స్ సెట్లు, ఆధార్‌కార్డు, ఫొటోలు తీసుకరావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9000251788, 9948351138 నెంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని పేద, వెనుకబడిన, గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, జూలై 29, (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణాసౌకర్యం, మందులు,పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. పిహెచ్ఎన్ మనోజ, హెచ్‌వి సంధ్య, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎం కోమల, విజయలక్ష్మి, సరిత, ఆశా కార్యకర్తలు, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## పాత ప్రతిపాదిక ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలుచేయాలి

**-సిపిఐఎం కేంద్రకమిటీ సభ్యుడు నాగయ్య**

బయ్యారం,జూలై29,(ప్రభాతవార్త)



పాత ప్రతిపాదన ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలు చేయాలని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సోమవారం గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పాత నమూనా ప్రకారం ఇల్లందు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా బేకుల పల్లి మండలం రోళ్లపాడు వద్ద 2016న నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ శంకుస్థాపన చేశారని నేటి వరకు తట్ట మట్టి కూడా తీయలేదన్నారు. ప్రాజెక్టు డిజైన్ మార్చి ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం చేస్తూ సత్తుపల్లి, వైరా ప్రాంతాలకు లబ్ధి చేకూరేలా నిర్మాణం సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే రోళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఇల్లందు నియోజకవర్గానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల అనుబంధ ప్రజాసంఘాలతో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగా బయ్యారం పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి కాలువల శాశ్వత మరామత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా బంగారంపై తీసుకున్న రుణాలు కూడా రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, అలువాల వీరయ్య, ఆకుల రాజు, శ్రీనివాస్, రాజన్న, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు జాతీయ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై29,(ప్రభాతవార్త)

ఐఎఫ్‌టియు జాతీయ జనరల్ కౌన్సిల్ ఆగస్టు 31న మహారాష్ట్ర, పూణేలో జరిగే కార్మిక ఊరేగింపు, సెప్టెంబర్ 1న పూణేలో ఐఎఫ్‌టియు జాతీయ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో కె.విశ్వనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారాం ప్రాజెక్టు ద్వారా మహబూబాబాద్‌కు సాగునీరు అందించాలన్నారు. బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. కుటీర పరిశ్రమల పైన జిఎస్టిని ఎత్తివేయాలని, చేనేత కార్మికులకు భద్రతతో కూడిన ఉపాధి కల్పించాలని, బిజెపి ప్రభుత్వం 44చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలన్నారు. అసంఘటిత కార్మికులకు రూ.26,500 వేతనాన్ని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె మదార్, నున్న అప్పారావు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఛలో అసెంబ్లీని జయప్రదం చేయాలి

మహబూబాబాద్,జూలై29,(ప్రభాతవార్త)



తెలంగాణరాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని కోరుతూ ఈ నెల 31న తలపెట్టిన ఛలో అసెంబ్లీని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్‌లో కేవలం 7.31శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి చట్టబద్ధత కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. పిడిఎస్‌యు, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట సతీష్, సంతోష్, ప్రణయ్, అఖిల్, రాజేష్, జైపాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈని వెంటనే బదిలీ చేయాలి

గార్ల, జూలై29 (ప్రభాతవార్త):



మండలంలో అనవసరమైన విద్యుత్ అంతరాయంతో మండల ప్రజలను అవస్థలు పాలుచేస్తు నాణ్యమైన విద్యుత్ అందించడంలో విఫలమవుతున్న విద్యుత్ ఏఈని వెంటనే బదిలీ చేయాలని గార్లమండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ జిల్లా ఉన్నతాధికారులను సోమవారం ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై ఒకవైపు దోమల బెడదతో విషజ్వరాల భారినపడి మాలుగుతుంటే మరోవైపు కరెంట్ అంతరాయం ఎప్పుడు పోతుందో, ఎందుకు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియక ఆందోళనలో గ్రామాల ప్రజలు మరీ అవస్థలు పడుతు ఏఈపై అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలపై పలుమార్లు ఏఈకి విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని, మండల పరిధి మర్రిగూడెం గ్రామానికి చెందిన గౌరిదేవి అనే రైతుకు సంబందించిన వ్యవసాయ భావి విద్యుత్ సరఫరాను కారణం లేకుండానే నిలిపివేశారని, ఈవిషయమై ఏఈని అడగగా ఫలితం లేకపోవడంతో ఏడిఈకి విన్నవించగా క్షేత్రస్థాయిలో ఏఈతో కలిసి పరిశీలించి సంబందిత రైతుకు కరెంట్ సరఫరా చేయాలని సూచించగా దానికి సంబందిత సామానులను తెచ్చుకోగా ఇప్పటికి అతిగతి లేదని వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఏంచేయాలో తెలియక రైతు ఆందోళన చెందుతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్న సంబందిత అధికారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

## పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వాహణపై దృష్టి సారించాలి

చెన్నారావుపేట, జూలై 29, (ప్రభాతవార్త)

చదువులతో పాటు పాఠశాల నిర్వాహకులు పారిశుద్ధ్య నివారణపై దృష్టి సారించాలని హెల్త్ సూపర్వైజర్ రామ్మేల్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. పాఠశాలలోని పరిసర ప్రాంతాలను అలాగే వంటశాల,మరుగుదొడ్లు వంటి వాటిని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్లు రామ్మేల్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో మంచిదన్నారు.అలాగే పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సురేందర్, ప్రిన్సిపాల్ అందెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, కృష్ణమోహన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్‌లో రుణమాఫీ ఇబ్బందులు

## బ్యాంకు ఎదుట రైతుల ఆందోళన

చిన్నగూడూరు,జూలై29,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీని రైతులకు ఖాతాలకు చేరకుండా మండలంలోని జయ్యారం గ్రామంలో ఇండియన్ బ్యాంకు మేనేజర్ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బ్యాంకు అధికారి చేసిన తప్పిదం వలన గ్రామంలోని రైతులందరికి రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బ్యాంకు ఎదుట సోమవారం రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రుణమాఫీ చేసినా నేటి వరకు తమ బ్యాంకు ఖాతాలో జమకాలేదని వారు అంటున్నారు. వ్యవసాయ అధికారిని, బ్యాంకు అధికారులను రుణమాఫీ ఇంతవరకు ఎందుకు కాలేదని అడిగితే సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సాంకేతిక సమస్య ఉంటే ముగ్గురు రైతులకు మాత్రమే ఎలా రుణమాఫీ జరుగుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఖాతాలో డబ్బులు పడ్డాక తిరిగి వాపస్ వెళ్లిపోయాయని చెబుతున్నారని అలా



ఎలా వెళ్తాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రాజు చేయాలనే సంకల్పంతో రైతు రుణమాఫీని అమలు చేస్తే బ్యాంకు అధికారులు మాత్రం తమ తప్పిదాలతో ప్రభుత్వ పథకాలకు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రుణమాఫీ అమలయ్యేలా చూడాలని వారు కోరుతున్నారు. ఈ ధర్నాలో బొమ్మ ఉప్పలయ్య, బండి వెంకన్న, బత్తిని శ్రీనివాస్, నూనావత్ కీమ, లక్ష్మీనారాయణ,రవి,రెడ్డి తదితరులు ఉన్నారు.

### బ్యాంకు మేనేజర్ వివరణ

రైతులు చేస్తున్న ధర్నాపై బ్యాంకు అధికారిని వివరణ అడుగగా మా బ్రాంచ్‌లో 1700 రైతుల ఖాతాలు ఉన్నాయని ఇప్పటి వరకు ముగ్గురికి మాత్రమే రుణమాఫీకి సంబందించిన డబ్బులు జమ అయ్యాయని దాదాపు రూ.1,50,000/- మాత్రమే జమ అయినట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల రైతుల అకౌంట్‌లో జమ అయిన డబ్బులు తిరిగి వాపస్ వెళ్లాయని రెండు రోజుల్లో తిరిగి రైతుల ఖాతాలో జమ అవుతాయని జోనల్ ఆఫీసర్ ద్వారా సమాచారాన్ని తెలుసుకొని తెలియజేస్తున్నట్లు చెప్పారు.




# చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

తొర్రూరు,జులై 29,ప్రభాతవార్త



పిడిఎస్‌యు పివైఎల్ ఆధ్వర్యంలో జులై 31 నిర్వహించే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పి డి ఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కోరారు.సోమవారం తొర్రూరు డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పి వై ఎల్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్ లో కేవలం 7.31% నిధులు కేటాయించి చేతులు దులుపుకొంది తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి 30% నిధులను కేటాయించి,పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీల వివరాలను అసెంబ్లీలో ప్రకటించాలని అనే డిమాండ్స్ తో చలో అసెంబ్లీని తలపెట్టడం జరిగిందని తెలిపారు.అన్ని ప్రజసంఘాల నాయకులు మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పిడిఎస్‌యు నాయకులు ఉడుత వేణు,మార్త వినిల్,పొడిశెట్టి వినయ్,సందీప్,సోమేష్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ స్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి

తొర్రూరు,జులై 29,ప్రభాతవార్త

న్యాయస్థానాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ డిమాండ్ చేశారు.సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్ సంఘం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్,టిఎంజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో కలసి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మాల,మహార్ అనుబంధ కులాల సంక్షేమ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు.మహిళా రిజర్వేషన్లను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ చట్టం తీసుకురావాలన్నారు.రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని కోరారు.అనేక జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ మాల మహానాడు ఢిల్లీ వేదికగా గొంతెత్తి పోరుబాటకు సిద్ధమైందన్నారు.ఆగసుట 7,8,9 తారీఖులలో దేశ రాజధాని ఢిల్లీలో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నామని ,ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు మాల బిడ్డలు బీసీలు పెద్ద ఎత్తున హాజరై చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరారు.ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లలో ఉన్న మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పట్టణ అధ్యక్షుడు అనపర్తి నాగేష్,గార అనిల్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,మాల యువత జిల్లా నాయకులు ఎనమాల రాకేష్,నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ స్థానిక యనమల శ్రీనివాస్ కిరణ్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వనభోజనాల కార్యక్రమం

తొర్రూరు,జులై 29,ప్రభాతవార్త



ఆషాడ మాసం పురస్కరించుకొని శ్రీ మార్కండేయ చేనేత యువజన సంఘం సభ్యులు,తొర్రూరు ప్రాంత పద్మశాలీలు ఆషాడ మాస వనభోజాలను ఖమ్మం రోడ్‌లోని కళ్యాణలక్ష్మి ఫంక్షన్‌హాల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు కందకట్ల సోమశేఖర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు.అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ వనభోజనాలలో భాగంగా పిల్లలు,పెద్దలు,ఆడపడుచులు ఆటపాటలతో,దండియా కోలాటలతో సంతోషంగా గడిపామని ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరుపుకోవాలని మానసిక వికాసానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని,పద్మశాలీలు ఐక్యతగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వనం మోహన్,కూరపాటి జగన్ అధ్యక్షుడు చిలుకమారి భాస్కర్,ప్రధాన కార్యదర్శి పారిపల్లి శ్రావణ్ కుమార్,కోశాధికారి ఆడెపు స్వామి సంఘ పెద్దలు బుధరపు శ్రీనివాస్,డా.కుసుమ సుదర్శన్,పెండం రమేష్,చిట్యాల శంకర్,చిట్యాల వెంకన్న,కస్తూరి పులేందర్,కోట వెంకటేవ్వర్లు,బైరి సతీష్,కూరపాటి శ్రీనాథ్,దుస్స శ్రీనివాస్,మామిడాల కోటేశ్వర్,కందగట్ల సోమన్న,బండారు కిరణ్,ఎలగందుల సంతోష్,రాపోలు సురేష్,ఆడెపు సంజీవ,రచ్చ కుమార్,మోతే శంకర్,మోతే విక్రమ్ మరియు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ కేంద్రంలో గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యమైంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్సై విజయలక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు కాషాయ రంగు దుస్తులు దరించి ఉన్నాడని, వయస్సు సుమారు 70 సంవత్సరాలు ఉండగా తెలియజేశారు. వృద్ధుని పేరు అప్పన్న అని, గత కొంతకాలం క్రితం మల్లూరు గుట్ట వద్ద నుంచి ఇక్కడకు వచ్చి రామాలయం వద్ద, పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని వెల్లడించారు. మృతుడికి సంబంధించిన కుటుంబీకులు, తెలిసిన వారు 8712682160ను సంప్రదించాలని ఎస్సై విజయలక్ష్మి కోరారు.

# వరద బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

సారపాక, ప్రభాతవార్త :

సీపీయం అనుబంధం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపహాడ్ మండల కమిటీ సమావేశం సోమవారం సారపాకలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఇటీవల కురిసిన వర్షాలకు రెండు సార్లు వచ్చిన గోదావరి వల్ల లోతట్టు ప్రాంతం ముంపు గ్రామాలకు గోదావరి నీళ్ల ఇళ్లలోని రావడం వలన ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, అదేవిధంగా గోదావరి వరదలకు రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, మోతె గ్రామం సారపాక, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం, సోంపల్లి ప్రాంత రైతుల పొలాలు గోదావరిలో మునిగాయని, ఈ రైతులకు ప్రభుత్వ అధికారులు, వరద పట్టిన భూములను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి భయ్యా రాము, కమటం మరియమ్మ, కుంజా రాంబాబు, పాండయ్య, జీవన్, పాలక రమాదేవి, శ్రీరాములు, రావులమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

# కామ్రేడ్ లింగన్న ఆశయాలు సాధన కోసం పోరాడుదాం

## -సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

సీపీఐ(ఎం.ఎల్) న్యూడె మోక్రసీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ లింగన్న ఆశయ సాధన కోసం పోరాడాలని ఆ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు వై.ఎస్.రెడ్డి పిలుపునిచ్చారు. కామ్రేడ్ లింగన్న 5వ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బూర్గంపహాడ్ మండలం మోతె గ్రామంలో జగన్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి మాట్లాడుతూ .. కామ్రేడ్ లింగన్న 2019 రోళ్లగడ్డలో సేద తీరుతున్న సమయంలో పట్టుకుని అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికి పోలీసులు చుట్టుముట్టి నిర్ధాక్షిణ్యంగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని అన్నారు. లింగన్న తన జీవితం మొత్తం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ గడిచారని, వైద్య, వైద్యం, రవాణా, విద్యుత్ సౌకర్యాల కోసం కొట్లాడారని అన్నారు. కావున్న ఆశయాల సాధనలో అందరూ పోరాడాలని కలిసి రావాలని,అప్పుడే ఆయనకు ఇచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ సమావేశంలో ఈడమ రాజు, బుగ్గ రామకృష్ణ, భద్రయ్య, ముత్తయ్య, భీముడు తదితరులు పాల్గొన్నారు.



## డెంగ్యూ లక్షణాలతో విద్యార్థి మృతి

చెన్నారావుపేట, జూలై 29, ప్రభాతవార్త

డెంగ్యూ లక్షణాలతో విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలంలోని బోడ మాణిక్యంతండా గ్రామంలో సోమవారం నెలకొంది. తండాకు చెందిన బోడ ఉమామోహన్‌నాయక్ దంపతుల కుమారుడు బోడ జీవన్(13) చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడన్నారు. ఇటీవల జ్వరం రావడంతో స్థానిక వైద్యులకు చూపించామన్నారు. తగ్గకపోవడంతో హన్మకొండలోనే ప్రైవేటు





హాస్పిటల్‌లో చేర్పించాలన్నారు. పరీక్షల అనంతరం బాలుడికి డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు చెప్పారన్నారు. కాగా చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి సోమవారం ఉదయం మృతిచెందాడన్నారు.

### తండాలో విషాదఛాయలు

బాలుడు మృతితో తండాలో విషాదఛాయలు అలముకున్నాయి. ఒక్కగానొక్క కొడుకు ఇలా అర్ధాంతరంగా చనిపోయాడని తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ రోధిస్తున్నారు. సరైన వైద్యం అందకనే మృతిచెందాడని ఇందుకు ఆసుపత్రి నిర్లక్ష్యం కారణమంటూ బంధువులు కుటుంబ సభ్యులు శవపనార్దాలు పెట్టారు. జరిగిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే బాలుడు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల విచారం

బాలుడి అకాల మృతిపట్ల కాంగ్రెస్ నాయకుల విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శింఠారు. పరామర్శించిన వారిలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ నాయకులు మొగిళివెంకట్‌రెడ్డి, మంద యాకయ్యగౌడ్, కేతిడి వీరారెడ్డి, రమాబాయి, మైబుసింగ్‌రాథోడ్, నన్నెబోయిన రమేష్‌యాదవ్, సిద్దెన రమేష్, తప్పెట రమేష్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సనాయక్, బాణోతు రమేష్‌నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

కేసముద్రం, జూలై 29, ప్రభాతవార్త

ఈ విద్యా సంవత్సరం నుండి కేసముద్రంలో ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులో చేరడానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి రాజు తెలిపారు. ఈ కళాశాలలో బిఎ కంప్యూటర్ అప్లికేషన్స్, బికాం కంప్యూటర్స్, బిఎస్సీ కంప్యూటర్‌సైన్స్‌లలో ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కేసముద్రం పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దోస్త్‌లో కేసముద్రం డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇక్కడ ప్రవేశం పొందవచ్చని తెలిపారు. సందేహాలు నివృత్తి చేసుకోవడానికి నేరుగా కళాశాలకు వచ్చి తెలుసుకోవచ్చని తెలిపారు.

### చక్రవర్తి హాస్పిటల్‌లో డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడు మృతి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్‌లో జ్వరంతో బాలుడు మృతిచెందగా డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలుడు మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నిన్న ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉందంటూ డాక్టర్లు ఇంజక్ వేశారని చెబుతున్నారు. ఈ ఇంజక్షన్ వికటించి ఈ రోజు బాలుడి మృతి చెందడాన్ని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు.

### ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

దుగ్గొండి, జూలై 29, ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి దూడెల సారంగం 45 అనే వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. మృతుడి భార్య కుమారుడు సిద్దు పోలీసుల వివరాల మేరకు రోజువారి కూలిపని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడన్నారు. ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కలత చెందిన పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉండే వాడని తెలిపారు. ఈ నెల 27న గడ్డిమందు తాగగా వరంగల్ ఎంజిఎంకు తరలించగా అనంతరం నర్సంపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తరలించి చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కూతురు ఉన్నారన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**పాఠశాలలో స్కావెంజర్స్‌ను నియమించాలి.**
**ప్రాథమిక పాఠశాలలకు హెచ్.ఎ. పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలి.**
**టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం డిమాండ్**

హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 29, ప్రభాతవార్త :

గత దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు విద్యావాలంటీర్లను నియమించి బదిలీ అయిన ఎస్జీటీలను అందరినీ వెంటనే రిలీవ్ చేయాలని స్కావెంజర్లను నియమించాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని. పి.యస్. హెచ్.ఎం. పోస్టు మంజూరు చేసి నాలుగు డిఏలు మంజూరు చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, సిపియస్ విధానం రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యులు రాష్ట్ర కార్యదర్శివ కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్య మంత్రి ప్రకటించి ఉన్నారని. ప్రభుత్వం ఏర్పాడిన దగ్గర నుంచి ఇంకా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.




**ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి :**

ఇటీవల జరిగిన పదోన్నతులలో బి.ఇ.డి అర్హత కలిగిన ఎస్జీటీలు ఎక్కువగా నష్టపోతున్నారు. పియస్‌హెచ్‌ఎం పోస్టులు పదివేలకు పెంచి బిఇడి అర్హత కలిగిన ఎస్జీటీలకు కూడా పదోన్నతులకు అవకాశం కల్పించాలని కోరారు. బదిలీలు పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నూతన పెన్షన్ విధానాన్ని (సి.పి.యస్.) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపియస్)ని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న 4 కరువు భత్యం (డిఏ)లు విడుదల చేయాలని, పిఆర్సీ కమిటీ రిపోర్టును తెప్పించుకొని సాధ్యమైనంత త్వరలో పిఆర్సి ప్రకటించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్ మాట్లాడుతూ జీవో 317 వలన ఉపాధ్యాయులు జీవితాలు అస్తవ్యస్తమైన పరిస్థితులు ఏర్పడినాయి. ఇట్టి జీవో బాధితులు సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘం నివేదికను తెప్పించుకొని సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

పాఠశాలల్లో ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చాలా పాఠశాలల్లో మరుగు దొడ్ల నిర్మాణం చేయించబడ్డాయి. కానీ పారిశుధ్య కార్మికులు లేక పోవడం వలన రోజువారి నిర్వహణ లేక విద్యార్థులు వాటిని ఉపయోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యానికి గురి అవుతున్నారు. పాఠశాలలు పున: ప్రారంభం అయి నెలకావస్తుంది. కావున పాఠశాలల అవసరాల దృష్ట్యా అన్ని పాఠశాలలకు పారిశుధ్య కార్మికులను, నైట్ వాచ్ మెన్లను, బడి గంట కొట్టడానికి నాలుగవ తరగతి ఉద్యోగులను వెంటనే నియమించాలని కోరారు. జిపిఎఫ్, మెడికల్ బిల్స్, ప్రభుత్వ భీమా బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, పిఆర్సీ ఎరియర్స్ బిల్లులు సంవత్సరకాలం పైగా పెండింగ్లో ఉన్నవి. ఉద్యోగ విరమణ చేసిన వారి బెన్ఫిట్స్ కూడా పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటిని సత్వరంగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఉన్నారు. కానీ నేటికీ 3,500 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు ఆర్థిక శాఖ వదద పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లులు పెండింగ్‌లో ఉండడం వలన ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు వివిధ ఇయంబలు వివాహ ఖర్చులు, వైద్య ఖర్చుల బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ ఉపాధ్యక్షులు జె.స్వామి, తన్వీర్, బుచ్చచారి, పూర్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉటుకూరి అశోక్, వివిధ మండలాల బాధ్యులు బి.పూర్ణచందర్, డి.రమేష్, పాటి రవి, పి. మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా మట్టిని తరలింపు

**పట్టించుకోని అధికారులు**

శంకరపట్నం, ప్రభాత వార్త:



ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షలాది రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరే గణేష్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలంలోని గొల్లపల్లి శివారులో నిర్మిస్తున్న గోదాం నిర్మాణం అక్రమంగా ఎర్రమట్టి మొరం ను తరలిస్తున్నట్లు అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. చుట్టుపక్కల రైతుల నుండి ఎలాంటి నో అబ్జెక్షన్ లేకుండా అధికారులు డిటిసిపి అనుమతులు ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు. గోదాం నిర్మాణానికి వందలాది ఎర్ర మట్టి మొరం అక్రమంగా తరలిస్తున్నారు. గొల్లపల్లి శివారులో కరీం పేటకు చెందిన వ్యాపారి గోదాం నిర్మాణాన్ని చేపట్టారని రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని, ఈ అక్రమ మట్టి తరలింపు వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం జరుగుతుందని, ఈ అక్రమ మట్టి తరలింపు వ్యవహారం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుంది..!

**- పార్టీ మారే ప్రసక్తే లేదు**

**- ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకై పాటుపడుతా**

**- ప్రజాసమస్యలపై ప్రతిపక్షమై గళమెత్తాలి**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



*పాలకుర్తి, జూలై 29 (ప్రభాతవార్త) :* అమలుకానీ హామీలతో ప్రజలను గారడీచేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలతో ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుందని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్రమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ అమలుకానీ హామీలతో ప్రజలను గారడీచేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలతో ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుందన్నారు. మోసపూరిత హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్లేందుకు ప్రతీ గ్రామం నుంచి ఒక బలమైన కార్యకర్తలను తయారుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సోషల్‌మీడియాలో తనపై వస్తున్నటువంటి పార్టీ మార్పుపై పుకార్లను మీరెవరూ నమ్మకండని, రానున్న స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, అన్నివిధాలుగా అండగా ఉంటూ గెలిపించుకుని తీరుతానని భరోసా ఇచ్చారు. కష్టపడే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అన్నారు. త్వరలోనే గ్రామ గ్రామాన రివ్యూమీటింగ్‌లు పెట్టి కష్టపడే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుం దామన్నారు. సోషల్‌మీడియా వరంగా ప్రతీ ఒక్కరూ ముందుండాలని, సోషల్ మీడియా ద్వారా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉండాలని దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీపీ నల్లనాగిరెడ్డి,మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, మాజీజిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, ఎల్లయ్య, పాముశ్రీను,మాటూరి యాకయ్య, పార్టీ ముఖ్యనాయకులు, అభిమానులు, యువజన సోషల్ మీడియా మహిళా నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

**-పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి**

**-డయల్ 100కి తక్షణమే స్పందించాలి**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



*మహబూబాబాద్,జూలై29,(ప్రభాతవార్త)* జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా పోలీసులు పనిచేయాలని జిల్లా ఎస్పి ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. సోమవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. డయల్100 కాల్‌కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చూడాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సి, ఎస్టి, గ్రేవ్ కేసుల్లో సత్వరమే విచారణ పూర్తిచేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపర్చాలని, నేర చేదన కంటే నేర నివారణ చాలా ముఖ్యమన్నారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావు ఇవ్వొద్దని పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఇచ్చిన పిర్యాదుల ఆధారంగా ఎంక్వైరి చేసి చట్టం పరిధిలోని వెంటనే కేసులను నమోదు చేసి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఎస్సి,ఎస్టి మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నిరంతరం పెట్రోలింగ్‌తోపాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలని దంక్ అండ్ డ్రైవ్‌తో పాటు డ్రగ్స్ డ్రైవ్ కూడా నిర్వహించాలన్నారు. ప్రతివారం కోర్టు డ్యూటి అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ముఖ్యమైన ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డయల్ 100కి కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా గంజాయితోపాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పిడియాక్టు క్రింద కేసు నమోదు చేయాలని ఎస్పి అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పిలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పైప్‌లైన్ లీకేజీలు పట్టించుకునే వారే లేరా..?

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జూలై 29, (ప్రభాతవార్త)* నగరంలోని దేశాయిపేట ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా ప్రధాన పైప్‌లైన్ పగలడం వల్ల రహదారి మొత్తం నీటితో నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లీకేజీలు అవుతున్న చోట్ల రహదారిపై పాకురు పట్టి ధ్వంసం కావడంతో వాహనదారులు జారి పడుతున్నారని, లీకేజీ కారణంగా చాలా వరకు మంచినీరు వృథాగా డ్రైనేజీలోకి పోతుందని ఇప్పటికైనా సంబంధితాధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# కస్తూర్బాకు దోమల బెడద..!

**- ప్రహరీచుట్టూ మురికినీరు.. పెరిగిన పిచ్చిమొక్కలు**

**- కస్తూర్బా విద్యాలయ ఆవరణలో పందులసంచారం**

*బచ్చన్నపేట, జూలై 29 (ప్రభాతవార్త) :*



వర్షాలు కురుస్తుండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమల ఉధృతి పెరిగి జనం రోగాల బారిన పడుతారని అధికారులు ఓవైపు హెచ్చరిస్తున్నారు. కానీ బచ్చన్నపేట మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం ఆవరణలో పెద్దఎత్తున పిచ్చిమొక్కలు పెరిగి దోమల ఉధృతికికారణమవుతుంది. పాఠశాలలోకి పందులు సైతం స్వైరవిహారం చేస్తున్నాయి. కస్తూర్బా విద్యాలయంలో ఆరవ తరగతినుంచి ఇంటర్ వరకు పెద్దసంఖ్యలో బాలికలు విద్యనభ్య సిస్తున్నారు. వారికి దోమలు కుట్టి అనారోగ్యానికి గురైతే ఎలా అంటూస్థానికులు ప్రశ్నిస్తున్నారు. బచ్చన్నపేట మండలకేంద్రం ఇందిరానగర్ నుంచి గోపాల్‌నగర్‌లోని కస్తూర్బా పాఠశాల ప్రహరీ గోడ వరకు, గోపాల్ నగర్‌లో నివాసం ఉంటున్న అనేక కుటుంబాల ఇళ్లలోనుంచి మురుగునీరు వచ్చి పాఠశాల ప్రహరీవైపుకు చేరుతోంది. ఈ నేపథ్యంలో కేజీబీవీ చుట్టూపరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జిల్లా, మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# అధ్వానంగా మారిన ఆసరవెల్లి మురళీనగర్ ప్రధాన రహదారి

**-చిరుజల్లుకే చిత్తడవుతున్న రోడ్డు**

**-నడవడానికి సైతం వీలులేని వైనం**

**-పట్టించుకోని పాలకులు**

*నల్లబెల్లి, జూలై 29, (ప్రభాతవార్త)* ప్రభుత్వం అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రధాన రహదారులు ఏర్పాటు కోసం పెద్దపీట వేసినప్పటికి కొంత మంది పాలకుల నిర్లక్ష్యంతో నడవడానికి సైతం వీలుకాని రహదారులుగా మారి చిరుజల్లుతో రోడ్డు చిత్తడవుతున్న సంఘటన మండలంలోని ఆసరవెల్లి నుండి మురళీనగర్ ప్రధాన రహదారిని చూస్తే అర్థమవుతుంది. గత కొంత కాలంగా ఆసరవెల్లి నుండి కొండాపూర్ గ్రామం నుండి మురళీనగర్, గణేష్‌నగర్ గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బంది కలుగుతున్నప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యాడని సంబంధిత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకటి రెండు వర్షాలకే మురళీనగర్, గణేష్‌నగర్ గ్రామాలకు మిగతా గ్రామాలతో సంబంధం లేకుండా ఉంటుందని దీంతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు. గత పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారి బురదమయంగా మారడంతో వాహనాల సంగతి దేవుడికి తెలుసు నడవడానికి సైతం ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ సమస్యపై దృష్టిపెట్టి తక్షణమే ఆసరవెల్లి, కొండాపూర్ గ్రామాల మీదుగా మురళీనగర్, గణేష్‌నగర్‌లకు వెళ్లే ప్రధాన రహదారిని పటిష్టంగా ఏర్పాటు చేసి ఆయా గ్రామాల ప్రజలను ఈ బురదమయమైన రహదారి నుండి విముక్తి కలిగించాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

